- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శనివారం
12-09-2026

సంపుటి : 01 సంచిక :172 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 172 NAMASTEY MAHAAPRABHA



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో
బ్రిక్స్ దూకుడు

- భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం
- 4 దేశాలతో మొదలైన కూటమి.. నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరణ
- ప్రపంచ జనాభాలో దాదాపు సగం
- ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటా
- వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతలో సహకారానికి కొత్త అవకాశాలు
- బ్రిక్స్ ద్వారా ప్రపంచానికి భారత్ చేరువవుతోందన్న ప్రధాని మోడీ

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ కూటమి దూసుకెళ్తోంది. 4 దేశాలతో మొదలైన ఈ వేదిక నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరించి.. ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి, ప్రపంచ ఎగుమతుల్లో 24 శాతం వాటాకు ప్రతినిధిగా నిలిచింది. ఈ నేపథ్యంలో వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసుల రంగాల్లో భారత్‌కు కొత్త అవకాశాలు తెరుచుకుంటున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ పేర్కొన్నారు.





భూకంపాన్ని సృష్టించిన
ఇజ్రాయెల్..

- హెజ్బొల్లా టన్నెల్‌పై ఇజ్రాయెల్ దాడి.. 4.1 తీవ్రతతో భూకంపం
- బాంబుల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ ప్రకంపనలు
- భూకంపంగా నమోదైన ప్రకంపనలు.. 4.1 తీవ్రతగా గుర్తింపు
- దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం
- అలి అల్ తాహెర్ రిడ్జ్‌లో హెజ్బొల్లా స్థావరంపై దాడి
- భారీ దాడితో టన్నెల్ పూర్తిగా కూల్చివేత
- దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు
- ఇరాన్ నిధులతో నిర్మించిన స్థావరాలను ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్



కులగణన ఒక ‘ఎక్స్‌రే’

- తెలంగాణ కులగణన సర్వే దేశానికే ఆదర్శం
- జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలి
- కులగణన చేద్దామా? వద్దా? బీజేపీ సూటిగా చెప్పాలి
- కులగణనతోనే బలహీన వర్గాలకు న్యాయం..
- దేశ సంపద సమాన పంపిణీకి మార్గం
- తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా సర్వే చేయాలి
- వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు
- అసెంబ్లీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మహాప్రభ)
దేశంలో సామాజిక అసమానతలను తొలగించి బలహీన వర్గాలకు న్యాయం చేయాలంటే జనగణనలో కులగణనను తప్పనిసరిగా చేర్చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. కులగణన చేద్దామా? వద్దా? అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వేను దేశానికి ఆదర్శంగా తీసుకుని, దేశవ్యాప్తంగా కూడా ఇలాంటి సమగ్ర సర్వే నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో జనగణన, కులగణన అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. కులగణన అనేది కులాలకు, రాజకీయ పార్టీలకు సంబంధించిన అంశం కాదని, సమాజ శ్రేయస్సుకు సంబంధించిన విషయమని పేర్కొన్నారు. సమాజంలో -మిగతా 3 లో

పాలిటెక్నిక్‌లను ప్రైవేటీకరించం

సాంకేతిక విద్యకు పరిశ్రమల అనుసంధానం

- జీఓ 97పై అపోహలుంటే సవరణలు చేస్తాం
- స్కిల్ యూనివర్సిటీకి ఏఐసిటిఇ అనుమతి తెస్తాం
- విద్యార్థులు రాజకీయ నాయకుల ఉచ్చులో పడొద్దు
- అర్హత గల కాలేజీలకే ఫీజు రీయింబర్స్‌మెంట్
- విద్యార్థి ముఖ గుర్తింపు హాజరు ప్రాతిపదికన చెల్లింపు
- విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు పెంచుతున్నాం
- అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్: సెప్టెంబర్ 11 (మహాప్రభ)
ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేసే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటివరకు ప్రభుత్వ ఆధీనంలో ఏ విధంగా ఉన్నాయో.. ఇకపై కూడా అలాగే కొనసాగుతాయని తెలిపారు. సాంకేతిక విద్యను పరిశ్రమల అవసరాలకు అనుసంధానం చేసి, విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలు, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే పాలిటెక్నిక్ కళాశాలలను యంగ్ ఇండియా యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువస్తున్నట్లు చెప్పారు. ఈ నిర్ణయంపై విద్యార్థుల్లో ఉన్న అపోహలను తొలగిస్తామని, జీఓ 97లో ఏవైనా సవరణలు అవసరమైతే చేస్తామని వెల్లడించారు. రాష్ట్ర శాసనసభలో తెలంగాణ విద్యా విధానంపై జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సీఎం రేవంత్ రెడ్డి సమాధానంగా సుదీర్ఘంగా ప్రసంగించారు. జెన్యూన్ కాలేజీలకే ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తామని, విద్యార్థుల -మిగతా 3 లో



బ్రిక్స్‌దే పైచేయి..

- ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ వాటా దాదాపు 40 శాతమన్న పుతిన్
- జీ7 దేశాల ఆర్థిక వాటా 29 శాతానికే పరిమితమైందని వ్యాఖ్య
- ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో మార్పులు అనివార్యమన్న రష్యా అధ్యక్షుడు
- బ్రిక్స్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా అభివర్ణించిన పుతిన్
- పాశ్చాత్య దేశాలు పోటీదారులను బలహీనపరుస్తున్నాయని ఆరోపణ
- రష్యాపై 30 వేలకుపైగా ఆంక్షలు విధించారన్న పుతిన్
- ఆంక్షలున్నా రష్యా ఆర్థిక వృద్ధి కొనసాగుతోందని వెల్లడి
- మోదీ--పుతిన్ భేటీలో ఉక్రెయిన్ సంక్షోభం, ద్వైపాక్షిక అంశాలపై చర్చ

వివాదాలు పరిష్కరించుకుందాం

- జిన్‌పింగ్ ఇండియా టూర్ వేళ బీజింగ్ పిలుపు
- బ్రిక్స్ సమ్మిట్ కోసం భారత్‌కు చైనా అధ్యక్షుడు
- నేడు ప్రధాని మోడీతో ద్వైపాక్షిక సమావేశం
- బ్రిక్స్ గ్లోబల్ సౌత్‌కు కీలక వేదికగా మారిందన్న చైనా
- ఏడేండ్ల తర్వాత భారత్‌కు వస్తున్న చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్



మరో ఉద్యమానికి బీఆర్ఎస్ సన్నద్ధం

రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు సమాయత్తం

- సాగునీటి ప్రాజెక్టుల వారీగా ఉద్యమాలు
- హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్‌పై పోరాటాలు
- ఫీజురియంబర్స్ మెంట్, 22ఏ, రైతాంగ సమస్యలే కీలకం
- కాంగ్రెస్ డిక్లరేషన్లు ప్రకటించిన ప్రాంతాల్లోనే బహిరంగ సభలు
- రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్న గులాబీ దళపతి కేసీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మహాప్రభ)
రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలే లక్ష్యంగా, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా బీఆర్ఎస్ మరో ఉద్యమానికి సిద్ధం అవుతున్నది. రాష్ట్రవ్యాప్త ఆందోళనలతో పాటు క్షేత్ర స్థాయి పోరాటాలకు ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నది. రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో మాట్లాడే అవకాశాలు లేకుండా ప్రభుత్వం చేసిన దాడులు, సస్పెండ్ అంశాలను తీవ్రంగా పరిగణిస్తూ పోరాటాలకు సన్నద్ధం అవుతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజాక్షేత్రంలోకి బీఆర్ఎస్ వెళ్లనుంది. కాంగ్రెస్ డిక్లరేషన్లు ప్రకటించిన ప్రాంతాల్లోనే బహిరంగ సభలు ఏర్పాటు చేసి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఉద్యమ ఎజెండాను బీఆర్ఎస్ రూపకల్పన చేస్తున్నది. గులాబీ అధినేత కేసీఆర్ తలపెట్టిన కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సందర్శన -మిగతా 3 లో





25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ

- సెప్టెంబర్ 17న ప్రతి ఇంటా దీపాలు వెలిగించాలి
- అక్టోబర్ 17 వరకు సేవా సంకల్ప్ అభియాన్
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 11 (మహాప్రభ)
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవా ప్రస్థానాన్ని పురస్కరించుకుని తెలంగాణ వ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడం ద్వారా మరింత చేరువ కావడం, అలాగే పార్టీ కార్యకర్తల్లో సేవా భావాన్ని పెంపొందించడమే ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. -మిగతా 3 లో



దేశవ్యాప్తంగా నిలిచిన బ్యాంకింగ్ సేవలు

- 5 రోజుల పనిదినాల కోసం బ్యాంకు ఉద్యోగుల సమ్మె
- బ్రాంచ్‌లు మూత.. క్యాష్ డిపాజిట్లు, విత్‌డ్రాల్స్ బంద్
- నిలిచిపోయిన చెక్కు క్లియరెన్సులు
- సమ్మెలో ఉద్యోగులతో పాటు అధికారులు
- పీఎస్‌బీల్లో సుమారు 8 లక్షల మంది సిబ్బంది
- రూ.4 లక్షల కోట్ల విలువైన చెక్కులు పెండింగ్‌లో
- ట్రెజరీ కార్యకలాపాలు సైతం నిలిపివేత
- కొన్ని రాష్ట్రాల్లో ఏటీఎంలలో నిండుకున్న నగదు
- హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ బ్యాంకుల్లో కొనసాగిన సేవలు
- డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలకు అంతరాయం లేదు
- ప్రతి శనివారం సెలవు ఇవ్వాలని ఉద్యోగ సంఘాల డిమాండ్
- సోమవారం నుంచి శుక్రవారం వరకు అదనంగా 40 నిమిషాల పని

స్టూడెంట్ వీసాలపై ఆస్ట్రేలియా కఠిన నిర్ణయం

-భారతీయ విద్యార్థుల వీసాల తిరస్కరణకు భారీగా పెరిగిన రేటు
-2026 జూన్‌లో 24.2 శాతానికి చేరిన వీసాల తిరస్కరణ
-పదేళ్లలో ఎన్నడూ లేనంత స్థాయికి పెరిగిన తిరస్కరణ రేటు
-భారత్ నుంచి దరఖాస్తు చేసుకున్న 40 శాతం విద్యార్థులకు నిరాశ
-నేపాల్ విద్యార్థుల వీసాల తిరస్కరణ 51 శాతం
-చైనా విద్యార్థుల వీసా తిరస్కరణ రేటు 5.8 శాతమే
-వలసల అవసరాలకు అనుగుణంగా తనిఖీలు పెంచిన ఆస్ట్రేలియా
-వీసా తిరస్కరణకు గురైనవారికి రివ్యూ, మళ్లీ దరఖాస్తు అవకాశం



న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11 (మహాప్రభ)
అంతర్జాతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాలను ఆస్ట్రేలియా తగ్గించింది. దీంతో భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడింది. గడిచిన పదేళ్లలో స్టూడెంట్ వీసాల తిరస్కరించిన రేటు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ దేశ హోంశాఖ డేటా ప్రకారం 2026 జూన్‌లో 24.2 శాతం మేర స్టూడెంట్ వీసాలను ఆస్ట్రేలియా తిరస్కరించినట్లు తెలిసింది. 2016 జూన్‌లో 7.9 శాతంగా ఉన్న తిరస్కరణ రేటు.. ఇక 2026 జూన్ వరకు అత్యధిక స్థాయికి చేరినట్లు ప్రభుత్వ డేటా ద్వారా వెల్లడైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నేపాల్, ఇండియా స్టూడెంట్ల వీసాలను ఆస్ట్రేలియా అత్యధిక స్థాయిలో తిరస్కరించింది. నేపాల్‌కు చెందిన 51 శాతం మంది విద్యార్థులను వీసాలను, భారత్‌కు చెందిన 40 శాతం మంది విద్యార్థులను వీసాలను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇక చైనా విద్యార్థుల వీసాల తిరస్కరణ రేటు 5.8 శాతం ఉన్నట్లు గుర్తించారు. వలసల అవసరాలకు తగినట్లు చెకింగ్ చేస్తున్నట్లు ఆస్ట్రేలియా చెబుతున్నా.. విద్యార్థుల వీసాలపై స్క్రూట్నీ పెరిగినట్లు డేటా ద్వారా తెలుస్తోంది. ఆస్ట్రేలియా వీసా తిరస్కరణకు గురైన విద్యార్థులు ముందుగా రెఫ్యూజల్ లెటర్‌ను పరిశీలించాలి, దాంట్లో పేర్కొన్న కారణాలను విశ్లేషించుకోవాలి, ఒకవేళ న్యాయపరంగా కరెక్టుగా ఉంటే, అవసరమైతే మళ్లీ దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుంది. అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ ట్రిబ్యునల్ ద్వారా విద్యార్థులు మరోసారి తమ వీసా అప్లికేషన్ చేసుకోవచ్చు.

మద్యం మత్తులో సర్జరీ చేసిన డాక్టర్.. బాబుకు జన్మనిచ్చి గర్భిణి మృతి

-డాక్టర్ కేపీ మద్యం మత్తులోనే గర్భిణి జూలీకి సర్జరీ
-ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తుండగా ప్రైవేటు
ఆస్పత్రిలో చేర్పించిన అంబులెన్స్ డ్రైవర్
-పురిటినొప్పులతో ఆస్పత్రికి చేరిన జూలీకి రాత్రివేళ సర్జరీ
-మద్యం మత్తులో తూగుతూనే ఆపరేషన్ చేసిన డాక్టర్ కేపీ
-మగబిడ్డకు జన్మనిచ్చిన అనంతరం విషమించిన జూలీ పరిస్థితి
-బరేలీ పెద్దాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి
-వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యుల ఆరోపణ
-డాక్టర్‌పై పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు చేసి దర్యాప్తు



న్యూఢిల్లీ:సెప్టెంబర్ 11 (మహాప్రభ)
ఉత్తర ప్రదేశ్‌లో దారుణం జరిగింది. ఒక గర్భిణికి మద్యం మత్తులో ఉన్న డాక్టర్ సర్జరీ చేయడంతో ఆమె ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన యూపీ, షాజహాన్‌పూర్ జిల్లాలో ఈ నెల 8న జరిగింది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలివి. పువాయాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాకర్వా గ్రామానికి చెందిన జూలీ అనే యువతి గర్భవతి.ఆమెకు సెప్టెంబర్ 8న సాయంత్రం పురిటినొప్పులు రావడంతో ఒక అంబులెన్సులో ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. మార్గమధ్యలో అంబులెన్స్ డ్రైవర్ పువాయాన్ సమీపంలోని ఒక ప్రైవేటు సమీపంలో ఆపాడు. అక్కడే చికిత్స బాగుంటుందని సూచించాడు. దీంతో అప్పటికే నొప్పులతో ఇబ్బంది పడుతున్న జూలీని అదే ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ రాత్రి పూట డ్యూటీలో ఉన్న డా.ఫిరోజ్.. మరో డాక్టర్ కేపీకి సమాచారం అందించాడు. దీంతో డాక్టర్ కేపీ ఆస్పత్రికి చేరుకున్నాడు. అప్పటికే అతడు మద్యం మత్తులో, తూగుతున్నాడు. అయినప్పటికీ సర్జరీ చేశాడు. జూలీ.. బాబుకు జన్మనిచ్చింది. కానీ, ఆ తర్వాత జూలీ పరిస్థితి విషమించింది. దీంతో ఆమెను బరేలీలోని పెద్దాసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా వైద్యులు సూచించారు. వారి సూచన మేరకు జూలీని అంబులెన్సులో తీసుకెళుతుండగా, మార్గమధ్యలో మరణించింది. దీంతో ఆమె కుటుంబ సభ్యులు వైద్యుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ మద్యం మత్తులో సర్జరీ చేయడం వల్లే జూలీ మరణించిందని ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఏఐ టెక్నాలజీతో మిస్సైళ్లు అభివృద్ధి చేస్తున్న యెమెన్ హౌతీలు: ఆంథ్రోపిక్ రిపోర్టు



న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11 (మహాప్రభ)
ఏఐతో మానవాళి అంతం అయ్యే అవకాశాలు ఉన్నట్లు ఆంథ్రోపిక్ పరిశోధకుడు జాకబ్ కాక్సన్ ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ భయాందోళనలకు తగినట్లే ఆంథ్రోపిక్ సంస్థ ఓ చేదు నిజాన్ని వెల్లడించింది. యెమెన్‌లోని హౌతీలు తమ క్లాడ్ ఏఐ టెక్నాలజీతో ఆయుధాలను డెవలప్ చేస్తున్నట్లు ఆంథ్రోపిక్ పేర్కొన్నది. క్షిపణులు, రాకెట్లకు చెందిన సాఫ్ట్‌వేర్‌ను క్లాడ్ ఏఐ ద్వారా డెవలప్ చేస్తున్నట్లు గుర్తించారు. క్లాడ్ మోడల్‌తో ఆయుధాలు తయారీ చేస్తున్న వివిధ బృందాలను గుర్తించినట్లు ఆ కంపెనీ వెల్లడించింది.చైనా, రష్యా, యెమెన్ దేశాల్లో క్లాడ్ మోడల్ ఆపరేషన్స్ జరుగుతున్నట్లు ఆంథ్రోపిక్ సంస్థ పేర్కొన్నది. యెమెన్‌లోని ఓ గ్రూపు.. మిస్సైల్ ప్రోగ్రామ్‌పై పనిచేస్తున్నదని, బాలిస్టిక్ క్షిపణులను ఆ గ్రూపు తయారు చేస్తున్నట్లు ఆంథ్రోపిక్ తెలిపింది. అయితే మానవ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల స్థానంలో ఆ గ్రూపు క్లాడ్ కోడ్‌ను వాడినట్లు ఆంథ్రోపిక్ ఆందోళన వ్యక్తం చేసింది. ఎగిరే వాహనాల కోసం కావాల్సిన గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ సాఫ్ట్‌వేర్ డెవలప్ కోసం క్లాడ్ కోడింగ్‌ను వాడుతున్నట్లు తెలిసింది. అయితే క్లాడ్ టెక్నాలజీ ఆధారంగా నిర్మించిన ఓ రాకెట్ ప్రయోగం వేళ విఫలమైనట్లు తెలిసిందన్నారు. క్షిపణికి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను కేవలం క్లాడ్ కోడింగ్‌తో యెమెన్ సంస్థ డెవలప్ చేసినట్లు ఆంథ్రోపిక్ చెప్పింది. ఏఐ మోడల్స్ ద్వారా జీవాయుధాలను తయారు చేసే అవకాశాలు ఉన్నట్లు కూడా ఆంథ్రోపిక్ సంస్థ తన హెచ్చరికలో పేర్కొన్నది.

కాళీమాత గుడిలో చేపలు తిన్న బెంగాల్ సీఎం

కోల్‌కతా సెప్టెంబర్ 11 (మహాప్రభ)
దుర్గాపూజ వేళ మాంసాహారం తినరాదు అని బెంగాలీలకు ఇటీవల ఓ హిందూ సాధువు సూచన చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారి తీశాయి. గుడిలో మాంసాహారాన్ని భుజించడం సంప్రదాయమా కాదా అన్న చర్చ జరిగింది. కానీ బెంగాల్‌లో మాత్రం గుడిలో చేపల్ని తింటారు. ఇక గురువారం కౌశిక్ అమావాస్య సందర్భంగా ఆ రాష్ట్ర సీఎం సువేందు అధికారి చేపలు తిన్నారు. కోల్‌కతాలోని కాళీఘాట్‌ను విజిట్ చేసిన ఆయన అక్కడ అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన ఫ్రై చేపను భుజించారు. ఫ్రైడ్ ఫిష్‌తో పాటు బసంతి పులావ్ ఆయన ప్లేట్‌లో ఉన్నట్లు ఫోటోలు, వీడియోలు రిలీజ్ అయ్యాయి.కాళీమాతకు మేక మాంసం. చేపల్ని నైవేద్యంగా పెట్టడం బెంగాల్‌లో సంప్రదాయం. ఇక ఆ నైవేద్యాన్ని భక్తితో భక్తులు సేవిస్తారు. అయితే శాఖాహార భోజన పద్ధతులను బెంగాలీలపై రుద్దుతున్నట్లు బీజేపీపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో సీఎం సువేందు అధికారి తాజా స్టంట్‌తో చెక్ పెట్టే ప్రయత్నం చేశారు. ఈ ఘటనతో శాఖాహార, మాంసాహార చర్చ ముగుస్తుందని ఆశిస్తున్నట్లు బీజేపీ పేర్కొన్నది. బెంగాలీ విశ్వాసాలను, సంప్రదాయాలను, జీవన



విధానాలను గౌరవిస్తామని, సీఎం సువేందు అధికారి నాయకత్వంలో బెంగాలీలకు అన్ని ప్రయోజనాలు కలిగేలా చేస్తామని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారి తెలిపారు. ఇటీవల భగేశ్వర్ ధామ్‌కు చెందిన ధీరేంద్ర శాస్త్రి.. ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ దుర్గాపూజ వేళ మాంసాహారాన్ని విడిచిపెట్టాలని పేర్కొన్నారు. దుర్గాపూజ వేళ నాన్ వెజ్ తింటున్న బెంగాలీలను పాకండులు అంటూ విమర్శించారు. బెంగాల్‌లోని మాంసం, లిక్కర్ షాపులు దుర్గాపూజ వేళ మూసివేయాలని కూడా భగేశ్వర్ బాబా తన ప్రసంగంలో తెలిపారు. ఆ వ్యాఖ్యలతో బెంగాలీ ప్రజల్లో వెజ్-నాన్‌వెజ్ అంశంపై చర్చ మొదలైంది. కానీ ఆ బాబాను ఓ కార్యక్రమానికి సీఎం ఆహ్వానించారు. బెంగాలీ ఆహార నియమావళి విషయంలో ఎవరూ తమకు హుకుం ఇవ్వలేరని సీఎం అన్నారు. బెంగాలీలు చేపలు, మాంసాన్ని తింటారని, ఈ అంశంలో వివేకానంద కూడా బెంగాలీలకు అనుకూలంగా మాట్లాడారని ఆ రాష్ట్ర బీజేపీ చీఫ్ సమిక్ భట్టాచార్య తెలిపారు. భగేశ్వర్ బాబా దిష్టబొమ్మలను దగ్ధం చేసిన వారిని అరెస్టు చేయాలని సీఎం ఆదేశించారు. తాను సనాతన హిందువును అని, మహాష్టమి నాడు దుర్గామాతను పూజిస్తానని, ఆ రోజు సాత్విక ఆహారాన్ని తీసుకుంటానని, కార్తీక మాసంలో కూడా శాఖాహారం తింటానని, అయితే కాళీమాతకు నైవేద్యం పెట్టిన నాన్‌వెజ్ ఆహారాన్ని కూడా తింటానని, ఇవాళ కాళీ గుడిలో అమ్మవారికి చేప తల, ఫ్రైడ్ ఫిష్, బసంతి పులావ్ పెట్టారని, వాటిని తిన్నట్లు సీఎం తెలిపారు.

పాకిస్తాన్‌లో మైనర్ హిందూ బాలికలపై దారుణం

-అంజాద్ సోలాంగి, మన్సూర్ సోలాంగి చేతిలో 13, 14 ఏళ్ల అక్కాచెల్లెళ్ల కిడ్నాప్
-బాలికలను బలవంతంగా ఇస్లాంలోకి మార్చిన నిందితులు
-మతమార్పిడి అనంతరం బాలికలకు బలవంతపు వివాహం
-తమను తల్లిదండ్రుల వద్దకు పంపాలంటూ కోర్టులో బాలికల వేడుకోలు
-బాలికల అభ్యర్థనను పట్టించుకోని జిల్లా కోర్టు
-తల్లిదండ్రుల వద్దకు పంపకుండా సురక్షిత ప్రాంతానికి తరలింపు
-సింధ్‌లో పది రోజుల్లో ఆరుగురు మైనర్ బాలికల కిడ్నాప్
వరుస ఘటనలపై సింధీ హక్కుల సంస్థ ఆందోళన

న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11 (మహాప్రభ)
పాకిస్తాన్‌లో మైనారిటీలపై వేధింపులు, దాడులు సాధారణమయ్యాయి. ముఖ్యంగా హిందూ యువతుల్ని కిడ్నాప్ చేసి, బలవంతపు మతమార్పిడులకు పాల్పడుతున్నారు. తాజాగా, అలాంటి ఒక ఘటనే ఇటీవల పాకిస్తాన్‌లో జరిగింది. 13, 14 ఏళ్ల వయసున్న హిందూ అక్కాచెల్లెళ్లను కిడ్నాప్ చేసి, బలవంతపు మత మార్పిడి చేశారు. అనంతరం పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ ఘటన ఈ నెల 9న పాకిస్తాన్, సింధ్ ప్రాంతంలోని తాండో అల్లహ్యార్ జిల్లాలో జరిగింది. ఈ ప్రాంతంలో హిందువులు ఎక్కువగా ఉంటారు.కచ్చి కోల్హి అనే హిందూ మతానికి



చెందిన 13, 14 ఏళ్ల బాలికలను అంజాద్ సోలాంగి, మన్సూర్ సోలాంగి అనే ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. బలవంతంగా ఇస్లాంలోకి మార్చారు. అనంతరం పెళ్లి చేసుకున్నారు. ఈ ఘటనపై బాధిత కుటుంబం స్థానిక జిల్లా కోర్టును ఆశ్రయించింది. బాధిత బాలికలు ఇద్దరూ కోర్టుకు హాజరయ్యారు. తమను కిడ్నాప్ చేసి, మత మార్పిడి చేసి, బలవంతంగా పెళ్లి చేసుకున్నారని ఆ బాలికలు కోర్టుకు తెలిపారు. తమను తల్లిదండ్రులతోపాటు ఇంటికి పంపించాలని బాలికలు కోర్టును వేడుకున్నారు. అయినప్పటికీ కోర్టు కరుణించలేదు. బాలికలను తమ తల్లిదండ్రులు ఉండే ఇంటికి పంపించేందుకు కోర్టు నిరాకరించింది. బాలికలను సురక్షిత ప్రదేశానికి మాత్రమే తరలించాలని కోర్టు ఆదేశించింది. ఈ విషయంలో బాలికలు న్యాయమూర్తిని ఎంతగా వేడుకున్నా, కన్నీళ్లు పెట్టుకున్నా సరైన స్పందన రాలేదు. ఈ ఘటన అక్కడి హిందువుల విషయంలో పాక్ ముస్లిం ప్రజలు, వ్యవస్థలు ఎలా ప్రవర్తిస్తున్నాయో తెలియజేస్తుంది. పాకిస్తాన్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై అమెరికాకు చెందిన సింధీ హక్కుల సంస్థ ఆవేదన వ్యక్తం చేసింది. సింధ్ జిల్లాలో గడిచిన పది రోజుల్లో ఆరుగురు మైనర్ బాలికలను కిడ్నాప్ చేసి, మత మార్పిడులకు పాల్పడ్డారని ఈ సంస్థ తెలిపింది. ఇటువంటి ఘటనలు పాకిస్తాన్‌లో సర్వసాధారణమైపోయాయని వెల్లడించింది.

26 ఏళ్ల యువకుడిలో గర్భసంచి..

-ఇన్‌ఫెర్టిలిటీ పరీక్షలో
బయటపడ్డ అరుదైన లక్షణం

న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11 (మహాప్రభ)
ఢిల్లీలో ఒక అరుదైన వైద్య ఘటన జరిగింది. స్త్రీలలో మాత్రమే ఉండే గర్భసంచి.. ఒక 26 ఏళ్ల యువకుడిలో గుర్తించారు. ఇదో అరుదైన శారీరక లక్షణమని వైద్యులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలివి. ఢిల్లీకి చెందిన 26 ఏళ్ల ఒక యువకుడు సంతానలేమి సమస్యతో ఇటీవల ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లాడు. అక్కడ ప్రత్యేక వైద్య నిపుణులు అతడికి పలు పరీక్షలు నిర్వహించారు. అతడికి మగవారికి లాగే అవయవాలు, ఇతర లక్షణాలు సాధారణంగానే ఉన్నాయి.కానీ, కొన్నింటిలో తేడాలున్నట్లు వైద్యులు గుర్తించారు. అతడికి రెండు వృషణాలు లేవు. అలాగే, వీర్య పరీక్ష నిర్వహించగా శుక్రకణాలు అస్సలు లేవని తేలింది. దీంతో అతడికి వైద్యులు మరిన్ని పరీక్షలు నిర్వహించారు. క్రోమోజోమ్ పరీక్ష నిర్వహించగా



మగవారికి ఉండే ఎక్స్‌వై మేల్ క్రోమోజోమ్‌లే ఉన్నాయి. ఈ విషయంలో ఎలాంటి లోపం లేదు. అనంతరం అతడికి ఎంఆర్ఐ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ నిర్వహించగా షాకింగ్ విషయం బయటపడింది. అదే.. అతడికి గర్భసంచి ఉండటం. అది కూడా మహిళల్లాగే పూర్తిస్థాయి గర్భసంచిని అతడి కడుపులో వైద్యులు గుర్తించారు. అలాగే, వృషణాలు కూడ గర్భసంచి లోపల ఉన్నాయి. అవి కూడా మహిళల్లో ఉండే అండాలలాగా ఉన్నట్లు కనుగొన్నారు. ఇలా మగవారిలో గర్భసంచి, అండాలు ఉండటాన్ని వైద్య పరిభాషలో పెర్సిస్టెంట్ ముల్లేరియన్ డక్ట్ సిండ్రోమ్ (పీఎండీఎస్) అంటారని వైద్య నిపుణులు అంటున్నారు. ఇది చాలా అరుదైన లక్షణమని అన్నారు. వారు మగవారిలాగే, ఇతర అవయవాలు, లక్షణాలు కలిగి ఉన్నప్పటికీ గర్భసంచి, అండాలు కలిగి ఉంటారని వైద్య నిపుణులు వివరించారు. ఇక, వీర్యంలో శుక్రకణాలు లేకపోవడాన్ని అజూస్పెర్మియా అంటారని కూడా వైద్యులు తెలిపారు. వీరికి పిల్లలు పుట్టే అవకాశాలు తక్కువే ఉంటాయన్నారు. ఈ అరుదైన లక్షణాలు బయటపడ్డ వ్యక్తిలోని గర్భసంచిని, వృషణాల్ని తొలగించామని వైద్యులు తెలిపారు. దీనికి కారణం ఉందన్నారు. ఇవి ఇలాగే ఉండిపోతే.. అవి క్యాన్సర్‌కు దారి తీసే అవకాశం ఉందని, అందుకే వాటిని అతడి శరీరం నుంచి తొలగించామని చెప్పారు. ప్రస్తుతం అతడు క్షేమంగానే ఉన్నట్లు తెలిపారు. అతడి గర్భసంచి, వృషణాల్ని పరీక్షల కోసం పంపించామన్నారు

స్టూడెంట్ వీసాలను తగ్గించిన ఆస్ట్రేలియా..

న్యూఢిల్లీ: సెప్టెంబర్ 11 (మహాప్రభ)
అంతర్జాతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాలను ఆస్ట్రేలియా తగ్గించింది. దీంతో భారతీయ విద్యార్థులపై తీవ్ర ప్రభావం పడింది. గడిచిన పదేళ్లలో స్టూడెంట్ వీసాల తిరస్కరించిన రేటు తారా స్థాయికి చేరినట్లు తెలుస్తోంది. ఆ దేశ హోంశాఖ డేటా ప్రకారం 2026 జూన్‌లో 24.2 శాతం మేర స్టూడెంట్ వీసాలను ఆస్ట్రేలియా తిరస్కరించినట్లు తెలిసింది. 2016 జూన్‌లో 7.9 శాతంగా ఉన్న తిరస్కరణ రేటు.. ఇక 2026 జూన్ వరకు అత్యధిక స్థాయికి చేరినట్లు ప్రభుత్వ డేటా ద్వారా వెల్లడైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో నేపాల్, ఇండియా స్టూడెంట్ల వీసాలను ఆస్ట్రేలియా అత్యధిక స్థాయిలో



తిరస్కరించింది. నేపాల్‌కు చెందిన 51 శాతం మంది విద్యార్థులను వీసాలను, భారత్‌కు చెందిన 40 శాతం మంది విద్యార్థులను వీసాలను తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఇక చైనా విద్యార్థుల వీసాల తిరస్కరణ రేటు 5.8 శాతం ఉన్నట్లు గుర్తించారు. వలసల అవసరాలకు తగినట్లు చెకింగ్ చేస్తున్నట్లు ఆస్ట్రేలియా చెబుతున్నా.. విద్యార్థుల వీసాలపై స్క్రూట్నీ పెరిగినట్లు డేటా ద్వారా తెలుస్తోంది. ఆస్ట్రేలియా వీసా తిరస్కరణకు గురైన విద్యార్థులు ముందుగా రెఫ్యూజల్ లెటర్‌ను పరిశీలించాలి, దాంట్లో పేర్కొన్న కారణాలను విశ్లేషించుకోవాలి, ఒకవేళ న్యాయపరంగా కరెక్టుగా ఉంటే, అవసరమైతే మళ్లీ దరఖాస్తు చేసుకునే వీలు ఉంటుంది. అడ్మినిస్ట్రేటివ్ రివ్యూ ట్రిబ్యునల్ ద్వారా విద్యార్థులు మరోసారి తమ వీసా అప్లికేషన్ చేసుకోవచ్చు.

భూకంపాన్ని సృష్టించిన ఇజ్రాయెల్..

-హెజ్బొల్లా టన్నెల్‌పై ఇజ్రాయెల్ దాడి.. 4.1 తీవ్రతతో భూకంపం
-బాంబుల తీవ్రతతో చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీ ప్రకంపనలు
-భూకంపంగా నమోదైన ప్రకంపనలు.. 4.1 తీవ్రతగా గుర్తింపు
-దక్షిణ లెబనాన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రకంపనల ప్రభావం
-అలి అల్ తాహెర్ రిడ్జ్‌లో హెజ్బొల్లా స్థావరంపై దాడి
-భారీ దాడితో టన్నెల్ పూర్తిగా కూల్చివేత
-దాడిని ధ్రువీకరించిన ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు
-ఇరాన్ నిధులతో నిర్మించిన స్థావరాలను ధ్వంసం చేశామన్న ఇజ్రాయెల్



నేటి టెక్నాలజీ యుగంలో బాంబు దాడులు ఎంత తీవ్రంగా ఉంటాయో చెప్పేందుకు ఈ దాడి ఒక ఉదాహరణ. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడి.. ఏకంగా భారీ భూంకపాన్ని సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్ని లెబనాన్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. భూకంప తీవ్రత 4.1గా నమోదైనట్లు అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే సంస్థ వెల్లడించింది.లెబనాన్‌లో హెజ్బొల్లా ఉగ్ర సంస్థకు చెందిన స్థావరాలు ఉన్న సంగతి తెలిసిందే. వీటిపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. తాజాగా అలి అల్ తాహెర్ రిడ్జ్ ప్రాంతంలోని హెజ్బొల్లాకు చెందిన ఒక టన్నెల్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడికి పాల్పడింది. ఈ భారీ దాడితో ఆ టన్నెల్ కూలిపోయింది. ఇదే సమయంలో బాంబు తీవ్రత కారణంగా చుట్టుపక్కల ప్రకంపనలు వచ్చాయి. దీని కారణంగా స్థానికంగా భూకంపం నమోదైంది. ఈ భూకంపం తీవ్రత 4.1గా ఉన్నట్లు అమెరికా సంస్థ తెలిపింది.దక్షిణ లెబనాన్‌లోని నబాతే సహా అనేక ప్రాంతాల్లో ప్రకంపనలు కనిపించినట్లు వెల్లడించింది. లెబనాన్‌పై జరిపిన ఈ దాడిని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, రక్షణ శాఖ మంత్రి ఇజ్రాయెల్ కట్జు కూడా అంగీకరించారు. దశాబ్దాల క్రితం ఇరాన్ నిధులతో నిర్మించిన తీవ్రవాద స్థావరాల్ని ధ్వంసం చేసినట్లు వారు ప్రకటించారు. ఈ ప్రాంతంపై పట్టు సాధించినట్లు చెప్పారు. దీనికి సంబంధించిన వీడియో కూడా విడుదలైంది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దూకుడు

-భారత్‌కు పెరుగుతున్న ప్రాధాన్యం
-4 దేశాలతో మొదలైన కూటమి.. నేడు 21 దేశాల కుటుంబంగా విస్తరణ
-ప్రపంచ జనాభాలో దాదాపు సగం
-ప్రపంచ వాణిజ్యంలో నాలుగో వంతు వాటా
-వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికతలో సహకారానికి కొత్త అవకాశాలు
--బ్రిక్స్ ద్వారా ప్రపంచానికి భారత్ చేరువవుతోందన్న ప్రధాని మోడీ



లిన్యూఢిల్లీ:లి ప్రపంచ రాజకీయ, ఆర్థిక వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యం పెరుగుతున్న వేళ.. బ్రిక్స్ వేదికపై భారత్ తన స్వరాన్ని మరింత బలంగా వినిపిస్తోంది. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ సమావేశాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన బ్రిక్స్ బిజినెస్ ఫోరంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల పాత్ర, భారత్ సాధిస్తున్న ఆర్థిక ప్రగతి, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, సరఫరా గొలుసు వంటి అంశాలను ఆయన ప్రస్తావించారు. బ్రిక్స్ కేవలం ఒక అంతర్జాతీయ కూటమి కాదని.. ప్రపంచంలోని అభివృద్ధి చెందుతున్న దేశాల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తోందని మోడీ స్పష్టం చేశారు. ప్రస్తుతం విస్తరించిన బ్రిక్స్ కుటుంబం ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. బ్రిక్స్ ప్రాధాన్యాన్ని ప్రధాని మోడీ తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. 2006లో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా దేశాలతో ప్రారంభమైన ఈ ఆలోచన.. తర్వాత దక్షిణాఫ్రికా చేరికతో బ్రిక్స్ గా మారింది. 2024 నుంచి ఈ కూటమి మరింత విస్తరించింది. ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, యూఏఈ వంటి దేశాలు సభ్యులుగా చేరగా, 2025లో ఇండోనేషియా కూడా పూర్తి సభ్యత్వం పొందింది. ప్రస్తుతం 11 పూర్తి సభ్య దేశాలతో పాటు 10 భాగస్వామ్య దేశాలతో విస్తరించిన కుటుంబంగా బ్రిక్స్ ఎదిగింది. అందుకే మోడీ దీనిని '21 దేశాల కుటుంబం'గా అభివర్ణించారు. బ్రిక్స్ విస్తరణ వెనుక ఉన్న అసలు బలం దాని జనాభా, ఆర్థిక సామర్థ్యం. 11 సభ్య దేశాలు మాత్రమే కలిపినా ప్రపంచ జనాభాలో దాదాపు సగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. కొనుగోలు శక్తి సమానత్వం (ppp) ఆధారంగా ప్రపంచ జీడీపీలో సుమారు 40 శాతం వాటా బ్రిక్స్ దేశాలదే. ప్రపంచ వాణిజ్యంలోనూ ఈ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోంది. 2003లో బ్రిక్స్ దేశాల సరుకుల ఎగుమతులు సుమారు 900 బిలియన్ డాలర్లుగా ఉండగా.. 2024 నాటికి అవి దాదాపు 6 ట్రిలియన్ డాలర్లకు చేరాయి. ప్రపంచ ఎగుమతుల్లో బ్రిక్స్ వాటా కూడా దాదాపు రెట్టింపై 24 శాతానికి చేరిందని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. భారత్‌కు బ్రిక్స్ కేవలం దౌత్య వేదిక కాదు. ఇది వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, ఇంధన భద్రత, సరఫరా గొలుసులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో కొత్త అవకాశాలను సృష్టించే వేదికగా మారుతోంది. బ్రిక్స్ దేశాలతో భారత్ వాణిజ్యం కూడా గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా చైనా, రష్యా, యూఏఈ, ఇరాన్, బ్రెజిల్, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో భారత్‌కు వాణిజ్య, ఇంధన, పెట్టుబడి సంబంధాలు ఉన్నాయి. మోడీ ప్రసంగంలోని ప్రధాన సందేశం కూడా ఇదే. బ్రిక్స్ ద్వారా భారత్ ప్రపంచంతో మరింత బలమైన ఆర్థిక అనుసంధానాన్ని ఏర్పరుచుకుంటోంది. భారతదేశం తన మార్కెట్, తయారీ సామర్థ్యం, డిజిటల్ మౌలిక వసతులు, స్టార్టప్ వ్యవస్థ, సాంకేతిక నైపుణ్యాలను బ్రిక్స్ దేశాలతో అనుసంధానించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, యుద్ధాలు, వాణిజ్య ఆంక్షలు, సుంకాలు, సరఫరా గొలుసుల అంతరాయాలు కొనసాగుతున్న సమయంలో బ్రిక్స్ దేశాల మధ్య వాణిజ్య సహకారం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. బ్రిక్స్ ఆర్థిక మంత్రులు, కేంద్ర బ్యాంకు గవర్నర్లు కూడా అంతర్జాతీయ ఆర్థిక సంస్థల్లో సంస్కరణలకు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకు వంటి సంస్థల్లో అభివృద్ధి చెందుతున్న దేశాలకు మరింత ప్రాతినిధ్యం ఉండాలని వారు కోరారు.

బ్రిక్స్‌దే పైచేయి..



న్యూఢిల్లీ,
ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బ్రిక్స్ దేశాల ప్రాధాన్యం వేగంగా పెరుగుతోందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచ జీడీపీలో బ్రిక్స్ దేశాల వాటా దాదాపు 40 శాతానికి చేరగా.. జీ7 దేశాల వాటా 29 శాతానికే పరిమితమైందని తెలిపారు. ప్రపంచ ఆర్థిక నాయకత్వంలో మార్పులు అనివార్యమని పేర్కొన్నారు.న్యూఢిల్లీలో జరిగిన బ్రిక్స్ వ్యాపార సదస్సులో పుతిన్ మాట్లాడుతూ.. బ్రిక్స్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక కూటమిగా అభివర్ణించారు. భారత్ సహా సభ్య దేశాల ఆర్థిక ప్రభావం పెరుగుతోందని, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాశ్చాత్య దేశాలు పోటీదారులను బలహీనపరిచేందుకు ఆంక్షలను ఉపయోగిస్తున్నాయని ఆరోపించారు. రష్యాపై 30 వేలకుపైగా ఆంక్షలు విధించినప్పటికీ తమ దేశ ఆర్థిక వృద్ధి కొనసాగుతోందని తెలిపారు.
మోదీ--పుతిన్ భేటీ
బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్ దాదాపు 45 నిమిషాలపాటు సమావేశమయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, భారత్--రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఉక్రెయిన్ సమస్యకు చర్చలు, దౌత్యమే ఏకైక మార్గమని మోదీ పునరుద్ఘాటించారు. రక్షణ, ఇంధనం, వాణిజ్యం, అంతరిక్షం, సాంకేతిక రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించడంపైనా ఇరువురు నేతలు చర్చించారు.

విబేధాలు పరిష్కరించుకుందాం

-జిన్‌పింగ్ ఇండియా టూర్ వేళ బీజింగ్ పిలుపు
-బ్రిక్స్ సమ్మిట్ కోసం భారత్‌కు చైనా అధ్యక్షుడు
-నేడు ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సమావేశం



బీజింగ్
బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు, ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చల కోసం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు రానున్న నేపథ్యంలో బీజింగ్ కీలక వ్యాఖ్యలు చేసింది. భారత్, చైనాలు తమ మధ్య ఉన్న విభేదాలను సరిగ్గా పరిష్కరించుకోవాలని చైనా విదేశాంగ శాఖ పిలుపునిచ్చింది. ఇరు దేశాల సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథంతో ముందుకు తీసుకెళ్లాలని కోరింది. మోదీ--జిన్‌పింగ్ ద్వైపాక్షిక సమావేశంపై మీడియా ప్రశ్నకు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ స్పందిస్తూ.. ఇరు దేశాల నాయకుల వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో సంబంధాలను కొనసాగిస్తామని తెలిపారు. పొరుగు దేశాలతో స్నేహపూర్వక, పరస్పర సహకార సంబంధాలను కొనసాగించేందుకు భారత్‌తో కలిసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందన్నారు. కజాన్, టియాంజిన్‌లో జరిగిన సమావేశాల తర్వాత వరుసగా మూడో ఏడాది ఇరువురు నేతలు భేటీ కానున్నారని పేర్కొన్నారు.
బ్రిక్స్ కీలక వేదిక
వర్ధమాన ఆర్థిక వ్యవస్థలు, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఐక్యత, సహకారానికి బ్రిక్స్ కీలక వేదికగా మారిందని మావో నింగ్ అన్నారు. బహుళపక్షవాదం, న్యాయం, సమ్మిళితత్వం, ఉమ్మడి అభివృద్ధికి బ్రిక్స్ కట్టుబడి ఉందని తెలిపారు. గ్లోబల్ సౌత్‌లో బ్రిక్స్ కీలక శక్తిగా ఎదుగుతోందని పేర్కొన్నారు.
ఏడేళ్ల తర్వాత భారత్‌కు
జిన్‌పింగ్ చివరిసారిగా 2019లో భారత్‌కు వచ్చారు. చెన్నై సమీపంలోని మామల్లపురంలో ప్రధాని మోదీతో అనధికారిక సమావేశంలో పాల్గొన్నారు. 2020లో గల్వాన్ ఘర్షణల తర్వాత భారత్--చైనా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో ఏడేళ్ల తర్వాత జిన్‌పింగ్ భారత్‌కు రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

25 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న మోదీ

మొదటి తరువాయి

అభియాన్ ఆరంభ రోజైన సెప్టెంబర్ 17న 'ఆశీర్వాద్ కా దియా' పేరిట రాష్ట్రంలోని ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి ప్రధానమంత్రికి శుభాకాంక్షలు తెలియజేయాలని రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిచ్చారు. నెల రోజుల పాటు సాగే ఈ ఉత్సవాల్లో భాగంగా రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు. మోదీ పాలనలో జన్‌ధన్ యోజన, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా పేదలను నేరుగా బ్యాంకింగ్ వ్యవస్థతో అనుసంధానించి సంక్షేమ ఫలాలను పూర్తి పారదర్శకంగా అందిస్తున్నామని ఆయన తెలిపారు. యూపీఐ, డిజిటల్ చెల్లింపుల విప్లవంతో భారత్ ప్రపంచ డిజిటల్ పేమెంట్ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ముద్ర రుణాల ద్వారా చేతివృత్తిదారులు, వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూతనిస్తున్నామని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే 'మేరే సప్నో కా భారత్', 'సేవా కీ కహానీ', 'సేవా జ్యోతి కలశ్ యాత్ర', 'సుశాసన్ సేవా సంవాద్' వంటి పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, మోదీ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేస్తామని పేర్కొన్నారు.

దేశవ్యాప్తంగా నిలిచిన బ్యాంకింగ్ సేవలు

న్యూఢిల్లీ:



దేశవ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో బ్యాంకింగ్ సేవలు నిలిచిపోయాయి. వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎఫ్‌బీయూ ఆధ్వర్యంలో ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు. దీంతో పలు ప్రభుత్వ బ్యాంకుల్లో బ్రాంచ్ కార్యకలాపాలు, నగదు లావాదేవీలు, చెక్కు క్లియరెన్సులు నిలిచిపోయాయి. అయితే హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, యాక్సిస్ వంటి ప్రైవేట్ బ్యాంకుల్లో సేవలు కొనసాగుతున్నాయి. డిజిటల్ బ్యాంకింగ్, యూపీఐ సేవలు యథావిధిగా పనిచేస్తున్నాయి.

కులగణన ఒక 'ఎక్స్‌రే'

మొదటి తరువాయి

నెలకొన్న అసమానతలను సరిచేయాలంటే ముందుగా వాటి తీవ్రతను, స్వభావాన్ని తెలుసుకోవాల్సి ఉంటుందని, అందుకు కులగణన ఎంతో కీలకమని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై సమగ్ర సర్వే నిర్వహించిందని భట్టి తెలిపారు. రాష్ట్రంలో ఏ కులానికి ఎంత జనాభా ఉంది, వారి వృత్తులు ఏమిటి, ఆర్థిక పరిస్థితి ఎలా ఉంది, ఎంతమంది చదువుకున్నారు, ఎంతమంది ఉద్యోగాల్లో ఉన్నారు, ఎంతమంది నిరుద్యోగులు, భూమి ఉన్నవారు ఎంతమంది, లేనివారు ఎంతమంది వంటి అనేక అంశాలను కూలంకషంగా సేకరించామని చెప్పారు. ప్లానింగ్ శాఖను పర్యవేక్షిస్తున్న డిప్యూటీ సీఎంగా తాను ప్రతిరోజూ ఈ ప్రక్రియను సమీక్షిస్తూ, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సర్వేను నిర్వహించామని తెలిపారు. తెలంగాణలో నిర్వహించిన ఈ సర్వే దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టినప్పుడు ప్రతిపక్ష సభ్యులు సైతం అభినందించారని గుర్తుచేశారు.
?దేశమంతా తెలంగాణ మోడల్ కావాలి తెలంగాణలో జరిగిన సర్వే తరహాలో దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి డిమాండ్ చేస్తోందని భట్టి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి పార్లమెంట్‌లోని వివిధ పార్టీల నాయకులతో పాటు ప్రధానమంత్రిని కూడా కలిసి దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని విజ్ఞప్తి చేశారని చెప్పారు. మంత్రులు కూడా ఈ అంశంపై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారని వివరించారు. అయినప్పటికీ కేంద్రం నుంచి ఆశించిన విధంగా స్పందన రాకపోవడంతో ఢిల్లీలో అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించి సమావేశం నిర్వహించి, తెలంగాణలో అమలు చేసిన విధానాన్ని వివరించామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇదే తరహాలో కులగణన నిర్వహించాలని కోరామని చెప్పారు. ? జనగణన నిర్వహించే సమయంలోనే కులగణనను కూడా అందులో చేర్చుతామని అప్పట్లో కేంద్రం చెప్పిందని భట్టి గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న జనగణనలో కులగణనను చేర్చకపోవడం బాధాకరమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జనగణనలో కులగణనను చేర్చాలని డిమాండ్ చేశారు. కులగణన లేకుండా దేశంలోని బలహీన వర్గాల వాస్తవ పరిస్థితులను ఎలా గుర్తిస్తారని ప్రశ్నించారు. కులగణనను చేర్చకుండా ప్రజలను పక్కదోవ పట్టించడం సరికాదన్నారు. ?"కులగణన చేద్దామా? వద్దా? అనే విషయాన్ని బీజేపీ సభ్యులు సూటిగా చెప్పాలి. కులగణనకు అనుకూలమైతే సభ తరఫున కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రికి పిలుపునివ్వాలి. వ్యతిరేకమైతే అదే విషయాన్ని స్పష్టంగా చెప్పాలి" అని భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణలో సర్వే జరిగిన విషయాన్ని అసెంబ్లీలోనే అభినందించి, ఇప్పుడు దేశంలో ఎక్కడా కులగణన జరగలేదని చెప్పడం సరైన విధానం కాదన్నారు. తెలంగాణ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతున్నామని స్పష్టం చేశారు. సమాజంలో ఆస్తులు, వనరులు అందరికీ సమానంగా అందడం లేదని భట్టి పేర్కొన్నారు. ఈ అసమానతలను తొలగించాలంటే ముందుగా సమస్య ఎక్కడ ఉందో తెలుసుకోవాల్సి ఉంటుందని అన్నారు. "సమాజం ఆరోగ్యంగా లేకపోతే ముందుగా ఎక్స్‌రే తీయాలి. వ్యాధిని నిర్ధారించాలి. ఆ తర్వాతే చికిత్స చేయాలి. సమాజంలో ఉన్న అసమానతలను గుర్తించే ఎక్స్‌రేనే కులగణన" అని భట్టి అభివర్ణించారు. కులగణన ద్వారా వివిధ సామాజిక వర్గాల వాస్తవ జనాభా, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయని, ఆ సమాచారం ఆధారంగా సంక్షేమ, అభివృద్ధి విధానాలను రూపొందించవచ్చని అన్నారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు, వనరులు, అభివృద్ధి ఫలాలు అందరికీ సమానంగా చేరేలా చర్యలు తీసుకోవచ్చని పేర్కొన్నారు. దేశంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా తెలంగాణలో నిర్వహించిన తరహాలో సామాజిక, ఆర్థిక, రాజకీయ సర్వే నిర్వహిస్తామని ప్రకటించారు. ఆ సర్వే ద్వారా దేశంలోని వివిధ సామాజిక వర్గాల వాస్తవ పరిస్థితులను తెలుసుకుని, వాటి ఆధారంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందిస్తామని చెప్పారు. జనాభా ప్రాతిపదికన దేశ అభివృద్ధికి అవసరమైన నిధులు, వనరులు, అవకాశాలు, ఆస్తులు అందరికీ న్యాయంగా, సమానంగా చేరేలా విధానాలను అమలు చేస్తామని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

పాలిటెక్నిక్‌లను ప్రైవేటీకరించం

మొదటి తరువాయి

మొదటి తరువాయి

ముఖ గుర్తింపు హాజరు ప్రాతిపదికన చెల్లింపులు చేస్తామని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. రాష్ట్ర నూతన విద్యా విధానాన్ని రూపొందించేందుకు విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని, కమిషన్ ఇచ్చిన నివేదికను పరిశీలించేందుకు కె.కేశవరావు నేతృత్వంలో కమిటీని నియమించినట్లు తెలిపారు. సభ్యులు తమ సూచనలు, సలహాలను కమిటీకి అందిస్తే ప్రభుత్వం వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉందన్నారు.
పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం తెలిపారు. పరిశ్రమల భాగస్వామ్యంతో ఆధునిక ప్రయోగశాలలు, పరికరాలు, శిక్షణ బాలా సదుపాయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. విద్యార్థులకు ఇంటర్నిప్లు, అప్రెంటిస్షిప్లు, ప్రాక్టికల్ ట్రైనింగ్ అవకాశాలను పెంచుతామని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, అడ్వాన్స్డ్ మ్యానుఫ్యాక్చరింగ్ వంటి కొత్త రంగాలకు అనుగుణంగా కోర్సులను ఆధునికరిస్తామని తెలిపారు. సాంకేతిక విద్య నైపుణ్యాభివృద్ధి విభాగాల అనుసంధానంతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో మౌలిక వసతులు, ల్యాబ్లు, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధిని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.
భూములు అమ్ముకుంటారని తప్పుడు ప్రచారం
పాలిటెక్నిక్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తారని, వాటి భూములను విక్రయిస్తారని, ఉద్యోగాలు పోతాయని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మంచి సంకల్పంతో పనిచేస్తుంటే విద్యార్థుల్లో అపోహలు కలిగిస్తున్నారని అన్నారు. ఐటిఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఎటిసి) మార్చి టాటా సహకారంతో నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఎటిసిల కోసం ప్రభుత్వం అదనంగా 282 ఎకరాల రెవెన్యూ భూమిని బదిలీయించిందని, ఒక్కో ఎటిసిపై సుమారు రూ.46 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఎటిసిల్లో చదివే విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్కాలర్షిప్ అందించేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. పాలిటెక్నిక్ విద్యకు సంబంధించి ఐసిటిఇ అనుమతులపై వస్తున్న విమర్శలపైనా సీఎం స్పందించారు. స్కిల్ యూనివర్సిటీకి అవసరమైన అనుమతులు తీసుకొస్తామని తెలిపారు. సాంకేతిక విద్యను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మార్చడం వల్ల విద్యార్థులకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాలల విషయంలో రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. పేద విద్యార్థులకు అన్యాయం జరగనివ్వబోమని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. రాజకీయ పార్టీలు చేస్తున్న దుష్ప్రచారాన్ని విద్యార్థులు, ప్రజలు అడ్డుకోవాలని కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర విమర్శలు చేశారు. అధికారం కోల్పోయినా అహంకారం మాత్రం పోలేదని వ్యాఖ్యానించారు. మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకున్న మాజీ మంత్రి హరీశ్రావు ఇప్పుడు అదే వ్యవస్థ అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు.
విద్యకు 15 శాతం బడ్జెట్ లక్ష్యం
విద్య ఒక్కటే జీవితాల్లో వెలుగులు నింపుతుందని తాను సంపూర్ణంగా నమ్ముతున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రపంచంతో పోటీపడాలంటే విద్యా విధానంలో మార్పులు అవసరమని పేర్కొన్నారు. విద్య కోసం రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం కేటాయించడమే తమ లక్ష్యమని చెప్పారు. గతంలో విద్యా రంగానికి తగ్గుతూ వచ్చిన బడ్జెట్ కేటాయింపులను తాము పెంచుతున్నామని చెప్పారు. 2023 24లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖకు రూ.19,093 కోట్లు కేటాయించగా.. తమ ప్రభుత్వం 2024 25లో రూ.21,292 కోట్లు కేటాయించిందన్నారు. 2025 26లో రూ.23,108 కోట్లకు, 2026 27లో రూ.26,647 కోట్లకు పెంచామని వివరించారు. మూడేళ్లలో విద్యాశాఖ బడ్జెట్ను రూ.7,554 కోట్లు పెంచామని చెప్పారు. అసెంబ్లీలో సభ్యులు ఇచ్చిన విలువైన సూచనలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు.

మరో ఉద్యమానికి బీఆర్ఎస్ సన్నాహం

మొదటి తరువాయి

రూట్ మ్యాప్ రూపొందించడంతో పాటు లక్షలాది జనాల సమీకరణలో నిమగ్నమైంది. త్వరలో గులాబీ దళపతి, పార్టీ అధినేత రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఉద్యమ కార్యాచరణపై దిశా నిర్దేశం చేయనున్నారు.
ప్రాజెక్టుల వారీగా పోరుబాట
తెలంగాణ సాగుభూములు ఎండిపోతుంటే కృష్ణా, గోదావరి జలాలను రేవంత్ రెడ్డి ఆంధ్రాకు తరలిస్తున్నారని బీఆర్ఎస్ మండిపడుతోంది. ప్రాజెక్టుల వారీగా ఆందోళనలు చేసేందుకు ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. కాళేశ్వరం 7వ బ్లాక్ 2 పిల్లర్లు కుంగిపోతే వాటిని పైసా ఖర్చు లేకుండా పునరుద్ధరించేందుకు ఎల్ అండ్ టీ ముందుకు వచ్చినా కాళేశ్వరం ప్రాజెక్టు లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ ప్రాజెక్టుల గేట్లు ఎత్తి ఆంధ్రాకు గోదావరి జలాలను తరలించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా పరిగణిస్తున్నది. బీఆర్ఎస్ పాలనలో కోటి 25 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చి రికార్డు స్థాయిలో పంటలు పండితే రేవంత్ రెడ్డి పాలనలో లక్షల ఎకరాలకే పరిమితం కావడం పట్ల బీఆర్ఎస్ మండిపడుతూ రైతు ఉద్యమాలను ఈ సమావేశంలో ఖరారుచేయనున్నట్లు తెలిసింది. ప్రధానంగా సాగునీరు, రైతుబంధు, రైతుబీమా, కౌలు రైతులకు ఆర్థిక సహాయం అంశాలపై రైతాంగ పోరాటాలకు నడుంబిగించే అవకాశముంది.
గ్రామ స్థాయిలో ఉద్యమాలు
మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించిన చెరువులను పడవు పెట్టడంతో భూగర్భ జలాలు అడుగుంటి బొరుబావులు అందె 250 టీఎంసీల నీరు అందుకపోవడం తో 3లక్షల ఎకరాల పంటలు ప్రశార్నకమయ్యా యని బీఆర్ఎస్ ఆందోళన వ్యక్తం చేస్తూ చెరువుల పరిరక్షణకోసం గ్రామీణ స్థాయిలో ఉద్యమాలను రూపొందించేందుకు బీఆర్ఎస్ యోచిస్తున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 16లక్షల ప్రభుత్వ

కుల వివక్ష చూపించిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..



తూప్రాన్, సెప్టెంబర్ 11.(మహాప్రభ)
మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటయపల్లి గ్రామంలో గురువారం శ్రావణమాస సందర్భంగా బోనాల పండుగను వెంకటయపల్లి దళితులు నిర్వహించారు. ఈ క్రమంలో మహిళలు సాయంత్రం బోనాలను తీర్చిదిద్దుకొని అమ్మవారికి సమర్పించే క్రమంలో బయలుదేరినారు. ఇదిలా ఉండగా గ్రామంలోని కొందరు యాదవ కులస్తులు దేవాలయానికి వెళ్లే రహదారికి అడ్డంగా ట్రాక్టర్లను పెట్టి వారిని అడ్డుకున్నారు. ఎవరిని అడిగి బోనాలు తీస్తున్నారు, ఎవరి స్థలం నుంచి మీరు వెళ్తారు అని మీరు మా స్థలము గుండా వెళ్ళడానికి వీలు లేదంటూ వారిని వెళ్లకుండా నిరోధించారు. ఎంతసేపు దళిత సంఘస్తులు బతిమిలాడిన వినిపించుకోకుండా అదే కోణంలో పట్టుబట్టారు. ఎలాగోలాగా బోనాల ఉత్సవాన్ని పూర్తి చేసుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం వెంకటయపల్లి గ్రామస్తులు తూప్రాన్ పోలీస్ స్టేషన్ లో కుల వివక్ష పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ అన్ని కుల సంఘాల వారు బోనాల పండుగలను చేసుకుంటే ఎలాంటి గొడవలు ఉండకూడదు, కానీ దళితులమైన మేము బోనాలను తీస్తే కుల వివక్ష చూపిస్తూ మా స్థలం గుండా వెళ్లడానికి వీల్లేదంటూ అంక్షలు పెడుతూ విచక్షణ రహితంగా మాట్లాడుతూ అడ్డుకున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు చెట్లపల్లి యాదగిరి సర్గల రాములు, కలకంటి సత్యనారాయణ మరియు గ్రామస్తులైనా శేఖర్, శ్రీనివాస్, చిన్న శేఖర్ దళిత నాయకులు మీడియాతో వారి బాధను వెలిబుచ్చారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి అడ్డుకున్న వ్యక్తులపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మీడియా ముందు మాట్లాడారు.

ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షుడిగా అక్షయ్ కుమార్ గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక

-హైదరాబాద్ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యాలయంలో విద్యార్థి నేతల చే ఘన సన్మానం

మేడ్చల్ సెప్టెంబర్ 11(మహాప్రభ)



ఎన్ ఎస్ యు ఐ మెదక్ జిల్లా అధ్యక్షుడిగా అక్షయ్ కుమార్ గౌడ్ ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్ గౌడ్ ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యాలయం హైదరాబాద్ వెళ్తూ మేడ్చల్ లో వాస్తవ తెలంగాణ మీడియా తో మాట్లాడుతూ ....జాతీయ రాష్ట్రస్థాయి ఎన్ ఎస్ యు ఐ విభాగం నాయకులు తాను చేసిన విద్యా రంగ సేవలను గుర్తించి ఇట్టి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ విద్యారంగా అభివృద్ధికి అలాగే విద్యార్థుల సమస్యలను పరిష్కరించే విధంగా విద్యార్థి విభాగం సహకారంతో అన్ని విధాలుగా తోడుండి ముందుకు వెళ్తానని ప్రభుత్వం నుండి విద్యార్థులకు కావలసిన సహకారాన్ని ఎప్పటికప్పుడు అందజేసేలా కృషి చేస్తానని తెలిపారు.నిరుపేద కుటుంబం నుండి వచ్చిన తాను విద్యార్థిగా ఎన్నో కష్టాలు పడ్డానని ఇకముందు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారి చదువులు సజావుగా సాగేందుకు ప్రత్యక్షంగా విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి న్యాయం అందే విధంగా ప్రభుత్వంతో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ తమ విధులు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడిన తమకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అలాగే అహర్నిశలు విద్యార్థుల సమస్యల కోసం పోరాడుతానని ఈ సందర్భంగా తెలియజేశారు.

గెజిటెడ్ అధికారుల దీర్ఘకాలిక సమస్యలను సెప్టెంబర్ 18లోగా పరిష్కరించాలి

- సీఎస్‌కు టీజీఓస్ రాష్ట్ర అధ్యక్షుడి వినతి



హైదరాబాద్,సెప్టెంబర్ 11(మహాప్రభ)
తెలంగాణ గెజిటెడ్ అధికారుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ టీజీఓస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు అన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుని కలిసి వినతిపత్రం సమర్పించారు. సెప్టెంబర్ 18వ తేదీలోగా గెజిటెడ్ అధికారుల సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన సీఎస్‌ను కోరారు. గెజిటెడ్ అధికారుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు, పెండింగ్ అంశాలను సీఎస్ దృష్టికి తీసుకెళ్లి, వాటిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఏలూరి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో హైదరాబాద్ టీజీఓస్ అధ్యక్షుడు ఎం.బి. కృష్ణయాదవ్, రంగారెడ్డి టీజీఓస్ అధ్యక్షుడు డా. కె. రామారావు, డీఏఓస్ రాష్ట్ర అధ్యక్షుడు షౌకత్ హుస్సేన్ పాల్గొన్నారు. గెజిటెడ్ అధికారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని వారు కోరారు.

పరిశుభ్రమైన భవితరానికై నేటి నుంచే వ్యర్థాలను వేరుచేయండి

-సర్పంచ్ రేణుక సంజువ్ యాదవ్
-ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్



గాంధారి సెప్టెంబర్ 11 (మహాప్రభ)
పరిశుభ్రమైన భవితరానికై నేటి నుంచి వ్యర్థాలను వేరుచేయాలని సర్పంచి రేణుక సంజువ్ యాదవ్, ఉపసర్పంచి భాస్కర్ గౌడ్ అన్నారు.
ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఘన వ్యర్థాలను 4 రకాలుగా వేరు చేసే తడి, పొడి, శానిటరీ, ప్రత్యేక జాగ్రత్త అవసరమైన వ్యర్థాల చెత్తబుట్టలను సర్పంచి, ఉపసర్పంచితో కలిసి గ్రామంలోని నాలుగు చోట్ల ప్రారంభించారు. మాజీ సర్పంచ్ సంజువ్ యాదవ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ 4 రకాల వ్యర్థాలను వేరుచేసి ఈ చెత్తబుట్టల్లో వేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు తడి, పొడి, చెత్తను వేరుగా చేసి శానిటరీలో వేయాలని పంచాయతీ కార్యదర్శి నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు నితిన్ పాటిల్, రవి, సాయిలు, రమేష్, అశోక్, గ్రామస్తులు వెంకట్, రవి, సురేష్, సాయిలు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

-బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల సాయం అందించిన కాముని మహిపాల్



రామాయంపేట సెప్టెంబర్ 11 మహాప్రభ
రామాయంపేట మండలంలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన దప్పు భూదయ్య అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందారు. భూదయ్య మృతి విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కాముని మహిపాల్ గురువారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి తన వంతు అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబ అవసరాల నిమిత్తం రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన మహిపాల్ ను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడే విద్యార్థికి ఆదర్శం..

-భావి పౌరులను తీర్చిదిద్దే బాధ్యత మనదే
-దేవరకద్రలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



దేవరకద్ర సెప్టెంబర్ 11 మహాప్రభ
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని దేవరకద్ర మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాధికారి పి. బలరాం ఆధ్వర్యంలో ఎంపీడీవో సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ పి. బలరాం మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని, విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని అన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలుగా మారకుండా, పెడదోవ పట్టకుండా పర్యవేక్షిస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.
నేటి విద్యార్థులే రేపటి దేశ పౌరులు అని కోయిలసాగర్ ప్రధానోపాధ్యాయులు రమేష్ పేర్కొన్నారు. సంపూర్ణ వ్యక్తిత్వంతో కూడిన పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ దమయంతి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయులను మనమే గౌరవించుకోవాలని, తాను కూడా ఉపాధ్యాయురాలిగా పనిచేశానని పేర్కొన్నారు. సన్మానం పొందిన ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్న రోజే ప్రతి ఒక్కరూ ఉత్తమ ఉపాధ్యాయులేనని బాలికల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాగేంద్రమ్మ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎంపీడీవో శ్రీనివాస్‌రావు పేర్కొన్నారు.
కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఆర్‌టీయూ-టీఎస్, యూటీఎఫ్, టీపీయూఎస్, టీపీఆర్‌టీయూ, యూటీఏ ఉర్దూ అసోసియేషన్, టీయూటీఎఫ్, డీటీఎఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కుర్మపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీఅర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమపథకాలప్రయోజనాలు అందాలి.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 11 (మహాప్రభ)
చింతపల్లి మండలం కుర్మపల్లి:గ్రామంలోఅర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులపంపిణీకార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కట్ట మహేష్, పంచాయతీకార్యదర్శిచైతన్యఆధ్వర్యంలోనిర్వహించిన ఈకార్యక్రమంలో అర్హత కలిగిన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. కార్డులుఅందుకున్నలబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కట్ట మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు రేషన్‌తో పాటు ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు మరింత సౌకర్యం కలుగుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమకుఅందుతున్న ప్రభుత్వ పథకాలనుసద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.గ్రామంలో అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తూప్రాన్ లో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

-అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



తూప్రాన్ సెప్టెంబర్ 11(మహాప్రభ)
తూప్రాన్: వినాయక చవితి సందర్భంగా తూప్రాన్ పట్టణంలో నిర్వహించనున్న వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అధికారులు ముందస్తు ఏర్పాట్లపై దృష్టి సారించారు.
వినాయక నిమజ్జనానికి సంబంధించిన ప్లాన్ ఆఫ్ యాక్షన్‌లో భాగంగా తూప్రాన్ పెద్దచెరువు నిమజ్జన ప్రాంతాన్ని ఆర్డీఓ బావయ్య తూప్రాన్, డీఎస్పీ తూప్రాన్, నరేందర్ గౌడ్ సీఐ వెంకటరాజు గౌడ్, ఎస్సై గంగరాజు,తూప్రాన్, ఎంఆర్ఓ, చంద్రశేఖర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రమేష్ అధికారులు మరియు ఇతర సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, వాహనాల రాకపోకలు, విగ్రహాల నిమజ్జనం సజావుగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమావేశం నిర్వహించి చర్చించారు. నిమజ్జన కార్యక్రమం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.

మండల స్థాయి అధికారులు, సర్పంచ్ లతో ప్రత్యేక సమావేశం

ప్రత్యేక అధికారి డీఆర్డీఓ దామోదర్ రెడ్డి





గాంధారి, సెప్టెంబర్ 11: (మహాప్రభ)
మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి డీఆర్డీఓ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్ లు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీబీజీ-రామ్-జీ పథకంలో డ్రైన్ అండ్ సోక్ పిట్ ల గురించి వివరించారు. మహిళా సంఘాల భవనాల పనులను వేగవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా అధికారులు తమ తమ శాఖల పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంఆర్ఓ రేణుక చౌహాన్, మండల స్థాయి అధికారులు, ముధోలి పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో కొండ ప్రశాంత్ రెడ్డి

స్వామివారికి ప్రత్యేక పూజలు.. ఘనంగా సన్మానం





దేవరకద్ర సెప్టెంబర్ 11 మహాప్రభ : మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో ఉ రగుట్టపై కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా బీజేపీ దేవరకద్ర నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ చైర్మన్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు గ్రామ ప్రజలు కొండ ప్రశాంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.

దేవరకొండ నూతన సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావి ని కలిసిన విజిలెన్స్ సభ్యులు యేకుల అనిత సురేష్



దేవరకొండ సెప్టెంబర్ 11(మహాప్రభ)
దేవరకొండ రెవెన్యూ డివిజన్ నూతన సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కరోలిన్ చింగ్ తియాన్ మావి ని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యేకుల అనిత సురేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.దేవరకొండలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నూతన సబ్ కలెక్టర్‌ను కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలను సబ్ కలెక్టర్‌తో క్షేత్రస్థాయి విషయాలను చర్చించారు. డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక పాలనలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని కోరారు. దీనికి సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావి స్పందిస్తూ, డివిజన్ అభివృద్ధికి, ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ యేకుల రాజారావు, చేపూరి మురళి పాల్గొన్నారు.

వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

డీజేలకు అనుమతి లేదు..
నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు: ఎస్పి భాస్కర్‌రెడ్డి



దేవరకద్ర సెప్టెంబర్ 11 మహా ప్రభ
దేవరకద్ర వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని దేవరకద్ర ఎస్పి భాస్కర్‌రెడ్డి సూచించారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, నిబంధనలపై దేవరకద్ర పోలీస్‌స్టేషన్‌లో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. వినాయక చవితి వేడుకల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు. నిర్వాహకులు, యువత పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే నిబంధనల ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. పండుగను సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఎస్పి భాస్కర్‌రెడ్డి సూచించారు. సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఇతరులు పాల్గొన్నారు.

జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

గాంధారి, సెప్టెంబర్ 10:
మండల కేంద్రంలో జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని గాంధారి రేంజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.





అమరవీరుల సేవలను గుర్తుచేసుకుంటూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం అటవీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అటవి క్షేత్ర అధికారి రమేష్ మాట్లాడుతూ..అటవీ వీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి సేవలు మరువలేనివని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు సలీం, ప్రతిభ, చిరంజీవులు, అహ్మద్ అలీ మరియు అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందజేసిన కిషన్ నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 11 (మహా ప్రభ)
బి. ఎన్.ఆర్ కాలనీలో గణేష్ ఉత్సవాలకు కిషన్ నాయక్ స్వామివారి ఉత్సవాల నిర్వహణ కోసం 10,000 /- ఆర్థిక సాయాన్ని (చందా) అందజేయడం జరిగింది. సంఘసేవలో, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో ఎల్లప్పుడూ ముందుంటూ తమవంతు సహకారాన్ని అందిస్తున్న కిషన్ నాయక్ కి గరుడాద్రి యూత్ సభ్యుల తరఫున మరియు కాలనీవాసుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు! విఘ్నేశ్వరుని ఆశీస్సులు కిషన్ నాయక్ అన్న కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము.

డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లో మౌలిక వసతుల కరువు పట్టించుకోని అధికారులు

దేవరకొండ సెప్టెంబర్ 11 (మహాప్రభ)
దేవరకొండ నియోజకవర్గం పట్టణ శివారులో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు మౌలిక వసతులు కరువై చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తాగునీరు డ్రైనేజీ వీధిదీపాలు లేక అవస్థలు పడుతున్నారు. దేవరకొండ పట్టణ శివారులో కొండ భీమనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు దాదాపు 520 ఇండ్లు పైగా ఉన్నాయి.గతంలో అధికారులు డ్రా పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయించారు. ఈ స్థలంలో దేవరకొండ పట్టణానికి చెందినవారు మరియు కొండ భీమనపల్లి గ్రామపంచాయతీకి చెందినవరికి కేటాయించారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఆవేదనకు గురి అవుతున్నారు. వేధిస్తున్న సమస్యలు ఇవి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రాంతంలో ఇండ్ల చుట్టూ ఎటు చూసినా చెట్లు చెదారం పేరుకుపోయింది పిచ్చి చెట్లు పెరిగి దోమలు విపరీతంగా పెరిగి గాయి,రాత్రిపూట సమయంలో పాములు తేళ్లు తిరుగుతున్నాయి లబ్ధిదారులు భయాందోళనలకు గురి అవుతున్నారు.తాగునీటికైనా స్థానానికైనా సరైన



టైంలో నీళ్లు వదలకపోవడంతో మరో పెద్ద ఇబ్బందిగా ఏర్పడ్డాది గతంలో డబల్ బెడ్రూంలో నివాసం ఉంటున్న అందరూ కలిసి ఎన్నో సందర్భాలలో ధర్నాలు చేసి అధికారులకు విన్నపించిన చూద్దాం అంటున్నారే తప్ప మమ్మల్ని పట్టించుకునే నాధుడే కరువైపోయారు ఇక్కడ నివసిస్తున్న లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ తరచూ యాక్సిడెంట్ అయి చాలా మంది చనిపోయారు ఈ మధ్యకాలంలో



ఇక్కడ స్పీడ్ బ్రేకర్స్ వెయ్యాలని రోడ్డు వెంట వీధిదీపాలు వెయ్యాలని వాటర్ మూడు రోజులకు ఒకసారి వదలాలని మున్సిపాలిటీ సిబ్బంది ప్రతిరోజూ వచ్చి శుభ్రం చేయాలని డబల్ బెడ్ రూమ్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి దక్షిణం వీరి యొక్క సమస్యలను పరిష్కరించాలని డబల్ బెడ్ రూమ్ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు

లంబాడి నాయకులను ముందస్తు అరెస్టు



తూప్రాన్,సెప్టెంబర్ 11(మహాప్రభ)
మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లంబాడి ఐక్యవేదిక మెదక్ జిల్లా అధ్యక్షులు నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్ శుక్రవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా లంబాడీల హక్కుల కోసం సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ మందిరము అడవిలో కాకుండా హైదరాబాదులో ఉండాలని ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేయాలని విద్యార్థుల స్కాలర్షిప్ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరుతూ చలో అసెంబ్లీ కార్యక్రమానికి గిరిజన విద్యార్థి సంఘం పిలుపుమేరకు కార్యక్రమానికి ముందస్తుగా అరెస్టు చేశారు అరెస్టు చేసిన వారిలో తూప్రాన్ మున్సిపల్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ రాథోడ్ జైపాల్ నాయక్ దిగావత్ శివ నాయక్ తదితరులు ఉన్నారు

దేవరకొండ మండలం పడమటి పల్లి లో కీ. శే పల్ల నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి పార చికిత్స శిబిరం.

దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 11 (మహాప్రభ)
దేవరకొండ మండలం పడమటిపల్లిలో శంకర నేత్రాలయ ఎం ఇ ఎస్ యు హైదరాబాద్ సౌజన్యంతో మరియు కీ.శే. పల్లా చంద్రారెడ్డి , బాలమ్మ మరియు కీ.శే. పల్లా ఊర్మిళ జ్ఞాపకార్థం పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ



ఆధ్వర్యంలో ఉచిత కంటి పొరచికిత్సశిబిరం నిర్ణయించారు. ఈ యొక్క కంటి శిబిరాన్ని దేవరకొండ మండల ప్రజలు అందరూ సద్వినియోగం.చేసుకోవాల్సిందిగా పల్లా నర్సిరెడ్డి మెమోరియల్ సొసైటీ సభ్యులు కోరడమైనది. ఈ యొక్క కంటి చూపుకు సంబంధించిన శిబిరాలు నిర్వహించడం చాలా సంతోషకరమని దేవరకొండ మండలం, మరియు పడమటిపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం. చేశారు

మండల స్థాయి అధికారులు, సర్పంచ్ లతో ప్రత్యేక సమావేశం

ప్రత్యేక అధికారి డీఆర్డీఓ దామోదర్ రెడ్డి



గాంధారి, సెప్టెంబర్ 11: (మహాప్రభ)
మండల కేంద్రంలో మండల ప్రత్యేక అధికారి డీఆర్డీఓ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్ లు మరియు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీబీజీ-రామ్-జీ పథకంలో డ్రైన్ అండ్ సోక్ పిట్ ల గురించి వివరించారు. మహిళా సంఘాల భవనాల పనులను వేగవంతం చేయాలని సూచించారు. శాఖల వారీగా అధికారులు తమ తమ శాఖల పురోగతిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజేశ్వర్, ఎంఆర్ఓ రేణుక చౌహాన్, మండల స్థాయి అధికారులు, ముధోలి పీఏసీఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి- బీజేపీ వినతి

-బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు సుధాకర్

దేవరకొండ సెప్టెంబర్ 11(మహాప్రభ)
దేవరకొండలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెప్టెంబర్ 17న అధికారికంగా నిర్వహించాలని కోరుతూ దేవరకొండ బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షులు వస్కుల సుధాకర్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ మరియు బీజేపీ నల్లగొండ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ జల్దా భాస్కర్ మాట్లాడుతూ... “తెలంగాణ విమోచన పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను, జీవితాలను త్యాగం చేశారు. వారి త్యాగాలను నేటి తరానికి తెలియజేయడం మనందరి బాధ్యత. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజల చరిత్రలో ఒక ముఖ్యమైన రోజు. ఈ చారిత్రక దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా ఘనంగా నిర్వహించి, స్వాతంత్ర్య సమరయోధులు మరియు ఉద్యమ వీరుల సేవలను స్మరించుకోవాలి” అని అన్నారు.



తెలంగాణ చరిత్రను, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఉప్పల వెంకటేశ్వర్లు నేతల వెంకటేశ్వర్లు బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి చిలక రాజు బిక్కు , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి సంధ్యారాణి, ఎర్ర బిక్షపతి,ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం ఉదయ్, పట్టణ ఉపాధ్యక్షులు కాసుల శంకరయ్య, కర్నాటి వజ్రకుమార్, పట్టణ కోశాధికారి నీల సుమన్, సీనియర్ నాయకులు వలసాని వెంకన్న, గంజి హరికుమార్, మాజీ మహిళా మోర్చా నాయకురాలు జల్దా గీత రాణి, పున్న నాగరాజు, ముసిని వెంకటేశ్వర్లు, పోలగొని గణేష్, జూలూరు శ్రీను, అవ్వారీ శేఖర్, మునగపాటి చంద్రకళ సభావాట్ లక్ష్మి బీల్లి సిద్ధు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన కే. శ్రీనివాస్‌రెడ్డి

జీఎంఆర్ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై పార్టీలో చేరిక



దేవరకద్ర సెప్టెంబర్ 11 మహాప్రభ
దేవరకద్ర: నియోజకవర్గం కొకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన కే. శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు.



దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితుడై కాంగ్రెస్‌లో చేరినట్లు ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కే. శ్రీనివాస్‌రెడ్డికి ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి సోదరుడు జి. భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవల పట్ల ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొకుంట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాదిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి గ్రామస్తుల సన్మానం



పాపన్నపేట,11 సెప్టెంబర్, (మహాప్రభ)
మెదక్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం పొందిన చిత్రియాల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తాళ్లపల్లి శ్రావణిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. తమ పిల్లలకు విద్యాబుద్ధులతోపాటు క్రమశిక్షణ, విలువలు, సంస్కారం నేర్పించడమే కాకుండా విద్యార్థుల భద్రత కోసం పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం విశేషంగా కృషి చేస్తున్న శ్రావణికి ఇటీవల మెదక్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం మా చిత్రియాల గ్రామానికి గర్వకారణం అని గ్రామ సర్పంచ్ బైరి సురేష్ తెలిపారు . ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

అవుతాపురంలో ఆరోగ్య సేవలు గ్రామానికి చేరువ..

-గ్రామ ప్రజలకు చేరువైన ఉచిత వైద్య శిబిరం..
-- పెద్ద సంఖ్యలో లబ్ధి పొందిన గ్రామస్థులు



పెద్దవంగర, సెప్టెంబర్ 11 (నమస్తే మహాప్రభ)
పెద్దవంగర మండలం అవుతాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజల నుంచి విశేష ఆదరణ పొందింది. గ్రామ సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్ చొరవతో, డా. శ్రీనివాస్ ఆర్థోపెడిక్స్ అండ్ జనరల్ హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఈ ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.
శిబిరంలో గ్రామస్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఎముకలు, కీళ్ల నొప్పులు, సాధారణ ఆరోగ్య సమస్యలకు సంబంధించి వైద్యుల సూచనలు, చికిత్స అందించారు. అవసరమైన వారికి మందులు, ఆరోగ్య పరిరక్షణపై సలహాలు కూడా అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తోటకూరి శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామానికి వచ్చి సేవలందించిన డా. శ్రీనివాస్ హాస్పిటల్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పావని, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

ప్రభుత్వం నెలకొల్పిన ప్రీ ప్రైమరీ పాఠశాలలపై షార్ట్ ఫిలిం చిత్రీకరణ



పాపన్నపేట, సెప్టెంబర్11(మహాప్రభ)
దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వ పాఠశాలలో నెలకొల్పిన ప్రీ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు ,అందుకోసం ,నెలకొల్పిన సౌకర్యాలను అందరికి అవగాహన కల్పించేందుకు అంజాగౌడ్ రచనా దర్శకత్వంలో షార్ట్ ఫిల్మ్ చిత్రీకరణ ను కుర్తివాడ ప్రాథమిక పాఠశాల లో జరిపారు.దీనికి కెమెరా మెన్ ప్రదీప్ ,ఎడిటర్ గా నరేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రావు ,ఉపాధ్యాయులు జనార్దన్ , మల్లేష్ ,శ్రీనివాస్ ,బాలరాజు, రాగిణీ పాల్గొన్నారు.

అమెరికా పర్యటన ముగింపు.. ఝాన్సీకి ఘన స్వాగతం

కాంగ్రెస్ శ్రేణుల సందడి



పెద్దవంగర, సెప్టెంబర్ 11
అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డికి హైదరాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. పుష్పగుచ్ఛాలతో ఆమెను అభినందించారు. అమెరికా పర్యటనలో ప్రవాస భారతీయులతో మహిళా సాధికారత, యువత ఉపాధి, విద్య, సామాజిక సేవా కార్యక్రమాలపై చర్చించినట్లు తెలిపారు. తెలంగాణలో విద్య, ఆరోగ్యం, మహిళలు, యువత అభివృద్ధికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఆమె పేర్కొన్నారు.

జనసేన పార్టీ సినీయర్ నాయకులు కొర్ర చందు నాయక్ అక్రమ హౌస్ అరెస్ట్





దేవరకొండ సెప్టెంబర్ 11 (మహాప్రభ) జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర విభాగం జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్ అక్రమ అరెస్ట్‌పై తీవ్ర నిరసన -- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గట్టి హెచ్చరిక అసెంబ్లీ సాక్షిగా గొంతు నొక్కాలని చూస్తే ఊరుకోం: అరెస్టులతో మా పోరాటం ఆగదు శాసనసభ సమావేశాల వేళ జనసేన పార్టీ సీనియర్ నాయకులు కొర్ర చందు నాయక్ ను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసి, నిర్బంధించడాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తారనే భయంతో ఒక గిరిజన నాయకుడిని, ప్రజా నాయకుడిని ఇంట్లోనే బంధించడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వ అహంకారానికి, పిరికిపంద చర్యకు నిదర్శనం కాంగ్రెస్, బీఆర్ఎస్ కూటమికి జనసేన హెచ్చరిక: అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు: ఎన్ని అక్రమ అరెస్టులు చేసినా, చందు నాయక్ ని ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా జనసేన పోరాటం ఆగదు, మా ఉద్యమం ఆగేది లేదు. మీ పోలీసు బలగాలు, నిర్బంధాలు మా ధైర్యాన్ని ఏమాత్రం సడలించలేవుమోసపూరిత హామీల ప్రభుత్వాలు: గత పది ఏళ్లు బీఆర్ఎస్ పార్టీ ప్రజలను నిలువునా ముంచి, అవినీతితో కేసీఆర్ కుటుంబం బాగుపడితే... నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కాని హామీలు ఇచ్చి అమాయక ప్రజలను నట్టేట ముంచింది రెండు పార్టీలూ ఒకటే -- ప్రజలు విసిగిపోయారులి పాలన చేతకాక, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక దృష్టి మళ్లించడానికి ఈ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి మార్క్ నిర్బంధాలు, బీఆర్ఎస్ మార్క్ అవినీతితో తెలంగాణ ప్రజలు పూర్తిగా విసిగిపోయారు తెలంగాణపై ఎగరబోయేది జనసేన జెండానే: ఈ రెండు పార్టీల డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల కుట్రలను తరిమికొట్టి, తెలంగాణ గడ్డపై జనసేన పార్టీ జెండా ఎగరడం ఖాయం ప్రజల పక్షాన జనసేన జనసేన పార్టీ ఎల్లప్పుడూ అమాయక ప్రజల వైపే ఉంటుంది. ప్రజల పక్షాన నిలబడి ప్రశ్నిస్తుంది, వారి హక్కుల కోసం చివరిదాకా పోరాడుతుంది. ప్రజల సొమ్మును దోచుకున్న ఈ నాయకుల అవినీతిని బయటపెట్టి, ఆ సొమ్మును తిరిగి ప్రజలకు అందేలా చూసే బాధ్యతను జనసేన తీసుకుంటుంది ప్రజాస్వామ్యాన్ని పూడ్చిపెట్టాలని చూస్తున్న ఈ రెండు పార్టీలకు ప్రజలే త్వరలోనే తగిన బుద్ధి చెబుతారు అని అన్నారు.

చంద్రశేఖర్ మృతికి ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ సంతాపం



కొత్తగూడెం సెప్టెంబర్ 11 (మహాప్రభ)
కొత్తగూడెం ఏరియాలో ఎస్‌అండ్‌పీసీ విభాగంలో విధులు నిర్వహించిన చంద్రశేఖర్ అకాల మరణం పట్ల ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, కమిటీ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి ఉద్యోగులు, సహచరులు, కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు. చంద్రశేఖర్ పార్థివదేహాన్ని సందర్శించిన అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సిరి కావేటి నాగేశ్వరరావు, సెంట్రల్ కమిటీ సెక్రటరీ బందెల విజయేందర్, వంగపల్లి సుమన్, కొప్పుల శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చంద్రశేఖర్ అకాల మరణం ఎంతో బాధాకరమన్నారు. విధి నిర్వహణలో ఆయన అందరితో కలిసిమెలిసి ఉండేవారని, ఆయన సేవలను సహచరులు గుర్తు చేసుకున్నారు. మృతుని కుటుంబ సభ్యులకు అసోసియేషన్ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. చంద్రశేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుక



పాపన్నపేట. సెప్టెంబర్ 11(మహాప్రభ)
పాపన్నపేట మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకను కొత్తపల్లిలోని అనంతపద్మనాభ స్వామి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ సతీష్ కుమార్ ,ఎంపీడీవో విష్ణు వర్ధన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని , ఎంత ఎత్తుకు ఎదిగినా గురువులను మర్చిపోవద్దని ,సమాజానికి గురువులే దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మండల స్థాయి లో ముప్పై రెండు మంది ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన ఏడుగురిని సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ,శ్రీనివాస్ రావు , భూజాత , శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయ సంఘాల నాయకులు పంతుల రాజు , బాలరాజు , ఎల్లం ,దుర్గా ప్రసాద్ , భూషణం ,సురేష్ ,రమేష్ , బాల మల్లేష్ , రాజశేఖర్ , రఫీ ఉపాధ్యాయులు వెంకట్రాం రెడ్డి నాగ భూషణం ,సాయి సిరి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన యశస్విని, ఝాన్సీ రెడ్డి



పెద్దవంగర, సెప్టెంబర్ 11: (మహా ప్రభ)
అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి చేరుకున్న సీఎం ఏ. రేవంత్‌రెడ్డిని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రితో చర్చించారు.

శ్రీ రంగనాయక స్వామి సన్నిధిలో భక్తి పరవశం

స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు అడ్వకేట్ మందడి సరోజ్ రెడ్డి.. ఆలయ అభివృద్ధికి రూ.10 వేల విరాళం





దేవరకద్ర, సెప్టెంబర్ 11: మహాప్రభ
దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలోని శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగాయి. బ్రహ్మోత్సవాల చివరి రోజు ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. ఈ సందర్భంగా హైకోర్టు అడ్వకేట్, బీఆర్ఎస్ పార్టీ దేవరకద్ర నియోజకవర్గ సీనియర్ నాయకులు మందడి సరోజ్ రెడ్డి శ్రీ రంగనాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో భక్తిభావంతో పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అర్చకులు పరమేశ్వర స్వామి సరోజ్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, ఆలయ చైర్మన్ నర్సింహ సాగర్ కలిసి మందడి సరోజ్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సరోజ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ రంగనాయక స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో రూ.10 వేల విరాళాన్ని ఆలయ నిర్వాహకులకు అందజేశారు. భక్తి విశ్వాసాలకు ఆలయాలు ప్రతీకలని, వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



దేవరకద్ర సెప్టెంబర్ 11 మహాప్రభ

దేవరకద్ర నియోజకవర్గం కొకుంట్ల మండలం--కురుమూర్తి రైల్వే స్టేషన్ల మధ్య రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 35--40 ఏళ్ల వయస్సున్న వ్యక్తి రైల్వే ట్రాక్‌పైకి వెళ్లగా, గుర్తుతెలియని రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కొకుంట్ల--కురుమూర్తి రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటర్ నంబర్ 150/13--14 వద్ద ఈ ఘటన జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు బూడిద రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉండగా, ఎలాంటి చొక్కా ధరించి లేడు. చామనచాయ రంగు, గుండ్రటి ముఖాకృతితో ఉన్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుడి వివరాలు తెలిసిన వారు లేదా అతడిని గుర్తించిన వారు మహబూబ్‌నగర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని రైల్వే ఎస్ఐ సూచించారు. సమాచారం ఇవ్వాల్సిన ఫోన్ నంబర్: 8712658597

భారీగా తగ్గిన బంగారం, వెండి ధరలు

రూ.2,620 వరకు పతనమైన పసిడి
కిలో వెండిపై రూ.10 వేల తగ్గుదల



హైదరాబాద్, సెప్టెంబరు 11:
బంగారం, వెండి ధరలు శుక్రవారం భారీగా తగ్గి కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో పాటు బులియన్ మార్కెట్‌లో నమోదైన మార్పుల కారణంగా పసిడి, వెండి ధరల్లో గణనీయమైన తగ్గుదల కనిపించింది. బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.2,400 తగ్గి రూ.1,40,150కు చేరుకుంది. అలాగే 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,620 తగ్గి రూ.1,52,890 వద్ద కొనసాగుతోంది. ఇటీవల వరుసగా పెరిగిన బంగారం ధరలు ఒక్కసారిగా తగ్గడంతో కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. మరోవైపు వెండి ధర కూడా భారీగా క్షీణించింది. కిలో వెండిపై ఏకంగా రూ.10,000 తగ్గడంతో ధర రూ.2,45,000కు చేరింది. పండుగల సీజన్‌కు ముందు బంగారం, వెండి ధరల్లో ఈ స్థాయిలో తగ్గుదల రావడం వినియోగదారులకు కొంత ఉపశమనం కలిగించే అంశంగా మారింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే ధరలు అమల్లో ఉండనున్నాయి. రానున్న రోజుల్లో అంతర్జాతీయ ఆర్థిక పరిణామాలు, డాలర్ మారకపు విలువ, బులియన్ మార్కెట్ ధోరణులను బట్టి ధరల్లో మరిన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

యూపీఐ చెల్లింపుల్లో కొత్త 'ట్యాప్ అండ్ పే' విధానం

క్యూఆర్ కోడ్ స్కాన్ అవసరం లేకుండానే చెల్లింపులు
ఎన్ఎఫ్‌సీ టెక్నాలజీతో మరింత వేగవంతమైన లావాదేవీలు



న్యూఢిల్లీ,
: దేశంలో డిజిటల్ చెల్లింపులు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో యూపీఐ లావాదేవీల విధానంలో మరో కీలక మార్పు రానుంది. ప్రస్తుతం విస్తృతంగా ఉపయోగిస్తున్న క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానానికి బదులుగా 'ట్యాప్ అండ్ పే' సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం దేశంలో ప్రతి నెలా 20 బిలియన్లకు పైగా యూపీఐ లావాదేవీలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో చెల్లింపులను మరింత సులభతరం చేయడానికి ఎన్ఎఫ్‌సీ టెక్నాలజీ ఆధారంగా పనిచేసే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే దుకాణాలు, షాపింగ్ మాల్స్, రెస్టారెంట్లు, టిఫిన్ బండ్లు వంటి చోట్ల క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాల్సిన అవసరం ఉండదు. వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌ను లేదా ఎన్ఎఫ్‌సీ సపోర్ట్ ఉన్న పరికరాన్ని చెల్లింపు యంత్రానికి దగ్గరగా ట్యాప్ చేస్తే చెల్లింపు పూర్తవుతుంది. ప్రస్తుతం కొన్ని బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు ఈ సాంకేతికతపై ప్రయోగాలు నిర్వహిస్తున్నాయి. రాబోయే రెండు నుంచి మూడు సంవత్సరాల్లో ఈ విధానం దేశవ్యాప్తంగా విస్తరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. దీంతో యూపీఐ చెల్లింపులు మరింత వేగవంతంగా, సురక్షితంగా మారడంతో పాటు డిజిటల్ లావాదేవీలకు కొత్త ఊపు లభించే అవకాశం ఉంది.

అక్టోబర్ 9 నుంచి ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్?

-సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం
-బ్యాంక్ కార్డులపై 10 శాతం వరకు తగ్గింపు అవకాశం



న్యూఢిల్లీ, సెప్టెంబరు 11:
ప్రముఖ ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ నిర్వహించే 'బిగ్ బిలియన్ డేస్' సేల్ కోసం వినియోగదారులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఏడాది సేల్ అక్టోబర్ 9 నుంచి ప్రారంభం కావచ్చంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఫ్లిప్‌కార్ట్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రచారంలో ఉన్న వివరాల ప్రకారం యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులతో కొనుగోళ్లు చేసే వినియోగదారులకు 10 శాతం వరకు తక్షణ తగ్గింపు లభించే అవకాశం ఉందని తెలుస్తోంది. స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తులపై భారీ డిస్కౌంట్లు అందించే అవకాశం ఉందని వినియోగదారులు అంచనా వేస్తున్నారు. ప్రతి ఏడాది పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని ఫ్లిప్‌కార్ట్ 'బిగ్ బిలియన్ డేస్' సేల్‌ను నిర్వహిస్తుంటుంది. ఈ సేల్ సందర్భంగా లక్షలాది ఉత్పత్తులపై ప్రత్యేక ఆఫర్లు, ఎక్స్చేంజ్ బోనస్‌లు, నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. మరోవైపు ఫ్లిప్‌కార్ట్‌కు పోటీగా అమెజాన్ కూడా అక్టోబర్‌లో ప్రత్యేక సేల్ నిర్వహించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రెండు సంస్థలు అధికారికంగా తేదీలను ప్రకటించిన తర్వాతే సేల్‌కు సంబంధించిన పూర్తి వివరాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

చరిత్ర సృష్టించిన లేడీ సెహ్వాగ్..!

చరిత్ర సృష్టించిన షఫాలీ వర్మ
ఆసియాకప్ సెమీస్‌లో హాఫ్ సెంచరీ
స్మృతి మంధాన రికార్డు బద్దలు



ఉమెన్స్ ఆసియా కప్ 2026 సెమీఫైనల్లో బంగ్లాదేశ్‌పై భారత్ ఘనవిజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. గురువారం దుబాయ్ వేదికగా జరిగిన ఈ మ్యాచులో టీమిండియా ఓపెనింగ్ బ్యాటర్ షఫాలీ వర్మ .. విధ్వంసకర ఇన్నింగ్స్‌తో అలరించింది. దీంతో మహిళల ఆసియాకప్ 2026లో ఫైనల్ బెర్తు సాధించిన తొలి జట్టుగా భారత్ నిలిచింది. ఈ మ్యాచులో షఫాలీ.. 40 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సర్లతో 64 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకుంది. అంతేకాకుండా పలు రికార్డులను ఆమె బద్దలు కొట్టింది.2026 క్యాలెండర్ ఇయర్‌లో అంతర్జాతీయ మహిళల టీ20లలో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా స్మృతి మంధానను దాటి షఫాలీ నంబర్ 1 స్థానానికి చేరుకుంది. స్మృతి మంధాన 18 ఇన్నింగ్స్‌ల్లో 590 పరుగులతో అగ్రస్థానంలో ఉండేది. కానీ షఫాలీ వర్మ 20 ఇన్నింగ్స్‌లలో 151.67 సంచలన స్ట్రైక్ రేట్‌తో మొత్తం 593 పరుగులతో స్మృతిని అధిగమించింది. ఈ జాబితాలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (465 పరుగులు) మూడో స్థానంలో ఉండగా, జెమిమా రోడ్రిగ్స్ (345), రిచా ఘోష్ (231) తదుపరి స్థానాల్లో ఉన్నారు. ఇక మ్యాచ్ ముగిసిన అనంతరం షఫాలీ వర్మ దుబాయ్‌లోని తీవ్రమైన వాతావరణంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "గ్రౌండ్‌లో హ్యూమిడిటీ (ఉక్కపోత) విపరీతంగా ఉంది. మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కొన్ని క్షణాల్లో నాకు అసలు ఊపిరి కూడా ఆడలేదు. ఒకేసారి ఎక్కువగా శ్వాస తీసుకుంటూ ఇన్నింగ్స్ నిర్మించే ప్రయత్నించా. తొలి 6 ఓవర్లలో పరుగులు చేయడం సులభం కాబట్టి పవర్ ప్లేలో ఫోర్లు, సిక్సర్లు బాది భారీ స్కోరు సాధించడమే నా బాధ్యత అని భావించి ఆడాను" అని షఫాలీ తెలిపింది.ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. 6 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. అనంతరం బంగ్లాదేశ్ 20 ఓవర్లలో కేవలం 7 వికెట్ల నష్టానికి 109 పరుగులు మాత్రమే చేసి, 40 రన్స్ తేడాతో ఓడిపోయింది. నేడు శ్రీలంక, పాకిస్తాన్ జట్ల మధ్య రెండో సెమీస్ జరగనుంది. ఇందులో గెలిచిన జట్టుతో భారత్.. సెప్టెంబర్ 13న ఫైనల్‌లో తలపడనుంది.

యూఎస్ ఓపెన్ మహిళల ఫైనల్లో రిబకినా-సబలెంకా పోరు

టైటిల్ కోసం టాప్-2 ఆటగాళ్ల మధ్య హోరాహోరీ
హ్యాట్రిక్‌పై సబలెంకా గురి.. నంబర్‌వన్ ర్యాంక్‌పై రిబకినా కన్ను



న్యూయార్క్,
యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ టాప్-2 ఆటగాళ్లు అరినా సబలెంకా, ఎలినా రిబకినా తలపడనున్నారు. సెమీఫైనల్స్‌లో ప్రత్యర్థులపై అద్భుత విజయాలు నమోదు చేసిన ఇద్దరూ తుది పోరుకు అర్హత సాధించారు. దీంతో శనివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌పై టెన్నిస్ అభిమానుల్లో భారీ ఆసక్తి నెలకొంది. కజకిస్థాన్‌కు చెందిన రెండో సీడ్ ఎలినా రిబకినా సెమీస్‌లో అమెరికా స్టార్ కోకో గాఫ్‌ను 3-6, 6-4, 6-4తో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. తొలి సెట్ కోల్పోయినప్పటికీ ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుని వరుసగా రెండు సెట్లు గెలిచి విజయాన్ని సొంతం చేసుకుంది. మరోవైపు ప్రపంచ నంబర్‌వన్, టాప్ సీడ్ అరినా సబలెంకా సెమీస్‌లో అమెరికన్ ప్లేయర్ జెస్సికా పెగులాపై 7-5, 6-2తో విజయం సాధించింది. ప్రస్తుతం 99 వారాలుగా ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌లో కొనసాగుతున్న సబలెంకా వరుసగా మూడోసారి యూఎస్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. అయితే రిబకినాకు ఈ ఫైనల్ మరింత కీలకంగా మారింది. ప్రస్తుతం ప్రపంచ రెండో ర్యాంక్‌లో ఉన్న ఆమె టైటిల్ గెలిస్తే నంబర్‌వన్ స్థానాన్ని సవాల్ చేసే అవకాశం ఉంటుంది. ఇద్దరు టాప్ సీడ్లు ఫైనల్లో తలపడుతుండటంతో ఉత్కంఠభరిత పోరు ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఫైనల్లో టాప్-2 సీడ్లు తలపడటం 2013 తర్వాత ఇదే తొలిసారి. 2013లో సెరీనా విలియమ్స్, విక్టోరియా అజరెంకా ఫైనల్లో పోటీపడ్డారు. దాదాపు 13 ఏళ్ల తర్వాత మళ్లీ అదే తరహా పోరు జరగనుండటంతో ఈ ఫైనల్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది

ధోనీపై ధోనీకి ఆసక్తి లేదు.. వాటా అంశంపై అతడు మాతో మాట్లాడలే..!



భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ భవితవ్యంపై అనిశ్చితి కొనసాగుతుండగా.. తదుపరి చెన్నై సూపర్ కింగ్స్ కోచ్ అతడేనా? అనే ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. ఈ ఉత్కంఠ కొనసాగుతుండగానే ధోనీ ఫ్రాంచైజీలో వాటా కొన్నాడనే వార్తలు ఇటీవల వైరలయ్యాయి. దాంతో ఈ విషయంపై ఫ్రాంచైజీ స్పందించింది. అసలు ధోనీకి తమను ఈ విషయం అడగలేదని, అతడికి ఆసక్తి కూడా లేదని వెల్లడించింది సీఎస్కే. అయితే.. మహీ భాయ్ మాత్రం వాటా కొనాలని భావించినట్టు కొన్ని కథనాలు చెబుతున్నాయి.ఐపీఎల్‌లోనూ సారథిగా చెరగని ముద్ర వేసిన మహేంద్ర సింగ్ ధోనీ సీఎస్కేలో వాటా కొన్నాడనే వార్తలు చర్చనీయాంశంగా మారాయి. ఆరంభ సీజన్ నుంచి చెన్నై జట్టుకు కొండంత ఆస్తిలా మారిన ధోనీకి ఫ్రాంచైజీలో వాటా ఉందని కథనాలు రాగా యాజమాన్యం మాత్రం అదేం లేదంటోంది. ఫ్రాంచైజీలో వాటా కావాలని ధోనీ ఎప్పుడూ అడగలేదు. ఈ విషయాన్ని మేము చర్చించలేదు. వాటా అంశంపై యజమాని ఎన్ శ్రీనివాసన్‌తో ధోనీ మాట్లాడినట్టు కూడా మాకు తెలియదు అని సీఎస్కే అధికారి ఒకరు మీడియాతో అన్నారు. కానీ, ఆయన చెబుతున్నది అవాస్తమని, సీఎస్కే షేర్లు ధోనీ కొన్నాడని కొన్ని కథనాలు స్పష్టం చేస్తున్నాయి.ప్రైవేట్‌గా కొన్నాడా..?
చెన్నై సూపర్ కింగ్స్ షేర్లను అమ్మకానికి పెట్టినప్పుడు ధోనీ కొన్నాడట. అయితే.. బహిరంగ మార్కెట్లో మాత్రం ఫ్రాంచైజీ తమ షేర్లను విక్రయించలేదు. మరి.. అలాంటప్పుడు తాలా ఎలా కొన్ని షేర్లను కొన్నాడు? అనే సందేహం వస్తుంది అందరికి. మార్కెట్ జాబితాలో సీఎస్కే కంపెనీ రిజిస్టర్ కానందున.. ప్రైవేట్‌గా ధోనీ వీటిని కొన్నట్టు సమాచారం.
క్రిక్‌బజ్ కథనం ప్రకారం ఈ మాజీ కెప్టెన్ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నాయి. వాటాదారుల పరంగా చూస్తే ధోనీ వద్ద ఉన్నవి చాలా తక్కువ. ప్రస్తుతం సీఎస్కే షేర్ల విలువ.. రూ.37.94 కోట్లు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ధోనీ ఈ నెలాఖరున స్వదేశం రానున్నాడు. అనంతరం చెన్నై తదుపరి కోచ్‌ను ఖరారు చేయడంలో ఫ్రాంచైజీతో చర్చించనున్నాడు మహీ భాయ్.

సంయుక్త మీనన్ బర్త్ డే టీజర్ విడుదల..

- వీరనారి అవతారం లుక్‌కు ఫిదా అవుతున్న ఫ్యాన్స్!



నిఖిల్ హీరోగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రం 'స్వయంభు' పై అంచనాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో సంయుక్త, నభా నటేశ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భువన్, శ్రీకర్ నిర్మిస్తున్న ఈ చిత్రం దాదాపు రెండేళ్లుగా షూటింగ్ జరుపుకుని ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేసుకుంది. ఈ రోజు సంయుక్త మీనన్ బర్త్ డే సందర్భంగా 40 సెకన్ల టీజర్ విడుదల చేశారు. ఇందులో వీరనారి పాత్రలో సంయుక్త కనిపించిన తీరు, కత్తి యుద్ధాలు చేసిన విధానం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది.ఇప్పటివరకు గ్లామర్, ఎమోషనల్ పాత్రల్లో కనిపించిన సంయుక్త.. 'స్వయంభు'లో మాత్రం పూర్తి భిన్నమైన అవతారంలో కనిపించబోతున్నట్లు టీజర్ స్పష్టం చేస్తోంది. 'స్వయంభు' కథ చారిత్రక నేపథ్యంలో సాగనున్నట్లు టీజర్‌ను చూస్తే అర్థమవుతోంది. రాజ్యాలు, అంతర్యుద్ధాలు, ప్రజలను కాపాడేందుకు జరిగే పోరాటాలు, వీరత్వంతో కూడిన సన్నివేశాలతో సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.ఈ నేపథ్యంలో సంయుక్త పోషిస్తున్న పాత్రకు కూడా కథలో కీలకం కానుంది. చేతిలో కత్తి పట్టుకుని యుద్ధరంగంలో పోరాడుతున్న ఆమె సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వీరనారి గెటప్‌లో సంయుక్త లుక్‌కు అభిమానుల నుంచి మంచి స్పందన వస్తోంది. మరో హీరోయిన్ నభా నటేశ్ కూడా ఈ సినిమాలో యువరాణి పాత్రలో కనిపించనుంది. ఆ మధ్య విడుదలైన టీజర్‌లో ఆమె లుక్ కూడా రాజసం ఉట్టిపడేలా ఉంది. చారిత్రక నేపథ్యానికి తగ్గట్టుగా రూపొందించిన సెట్స్, వస్త్రధారణ, పాత్రల లుక్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. నిఖిల్ కూడా తన కెరీర్‌లో ఇంతకు ముందు చేయని తరహా పాత్రలో కనిపించనున్నట్లు టీజర్ ద్వారా తెలుస్తోంది. భారీ యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగాలకు కూడా సినిమాలో ప్రాధాన్యత ఉన్నట్లు కనిపిస్తోంది. కమెడియన్ సునీల్ ఈ సినిమాలో పూర్తిగా భిన్నమైన పాత్రలో కనిపించనున్నారు. ఆయన పాత్ర ఎలా ఉండబోతుందనేది ఆసక్తిని కలిగిస్తోంది. చారిత్రక నేపథ్యానికి భారీ యాక్షన్, విజువల్స్, డ్రామాను జోడించి సినిమాను రూపొందించినట్లు కనిపిస్తోంది.

ప్రభాస్ 'ఫౌజీ' వాయిదా?

'స్పిరిట్' విడుదలపై పడనున్న ప్రభావం!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న సినిమాల విడుదల తేదీలకు సంబంధించి సోషల్ మీడియాలో తాజాగా రకరకాల ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' సినిమాను తొలుత డిసెంబర్ 3, 2026న విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేసిన సంగతి తెలిసిందే. అయితే షూటింగ్ మరియు పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం కారణంగా ఈ చిత్రాన్ని 2027 మార్చికి వాయిదా వేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. దీనిపై చిత్ర యూనిట్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.అయితే ఒకవేళ 'ఫౌజీ' విడుదల తేదీ మార్చికి మారితే, అది ప్రభాస్ ఇతర సినిమాల షెడ్యూల్‌పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. ముఖ్యంగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటించనున్న భారీ బడ్జెట్ సినిమా 'స్పిరిట్'ను మార్చి 5, 2027న విడుదల చేసేలా ఇదివరకే షెడ్యూల్ ప్రకటించారు. 'ఫౌజీ' డేట్ మారుతుందనే ప్రచారం నేపథ్యంలో 'స్పిరిట్' విడుదల కూడా వాయిదా పడుతుందనే టాక్ వినిపిస్తోంది. అయితే, దీనిపై ఎలాంటి అధికారిక స్పష్టత లేదు. నిర్మాణ సంస్థల నుంచి తుది నిర్ణయం వెలువడితేనే ఈ డేట్లపై పూర్తి క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



ట్రెడిషనల్ లుక్‌లో అదరగొట్టిన 'బేబి' బ్యూటీ వైష్ణవి చైతన్య..!

అలా కనిపించడమే నా లక్ష్యం

కేవలం అందంతో మాత్రమే కాకుండా నటనతో ప్రేక్షకుల మనసుల్ని గెలవాలన్నదే తన లక్ష్యం అంటున్నది కన్నడభామ ఆషికా రంగనాథ్. ఈ గురువారం 'సర్కార్ 2' సినిమా ద్వారా పాన్ ఇండియా ప్రేక్షకులను పలకరించింది ఈ అందాలభామ. పాత్రల ఎంపిక గురించి ఆషికా మాట్లాడుతూ 'సినీరంగంలోకి ప్రవేశించిన రెండుమూడేళ్లకే తెలుగులో అవకాశాలు వచ్చాయిఆ టైమ్‌లో ఎలాంటి పాత్రలను ఎంచుకోవాలో కూడా నాకు తెలియదు. వచ్చిన ప్రతి సినిమాకూ ఓకే చెప్పాను. ఇప్పుడు నాలో పరిపక్వత వచ్చింది. స్టార్ హీరోల పక్కన మెరవడం కంటే, ప్రాధాన్యత ఉన్న పాత్రల్లో నటించడానికే ఆసక్తిగా ఉన్నా. కథ విన్నప్పుడు అందులో నా పాత్ర, ప్రేక్షకులపై దాని ప్రభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని సినిమాలకు ఓకే చెబుతున్నాను. నటించిన ప్రతి సినిమాలోనూ కొత్తగా కనిపించడమే నా లక్ష్యం' అంటూ చెప్పుకొచ్చింది ఆషికా రంగనాథ్.

త్రివిక్రమ్ క్రేజీ ప్లాన్..

తెలుగులోకి 'హనుమాన్ అంశ్'!



ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవితం ఆధారంగా తెరకెక్కిన సంచలన చిత్రం 'హనుమాన్ అంశ్' బాలీవుడ్‌లో కలెక్షన్లతో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. అయితే ఇంతటి ఘనవిజయం సాధించిన సినిమా తెలుగులోకి రాబోతున్నట్లు తెలుస్తుంది. హిందీ బెల్ట్‌లో ఘన విజయం సాధించి ప్రేక్షకాదరణ పొందిన ఈ చిత్రాన్ని, టాలీవుడ్ ప్రముఖ అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ తెలుగులో విడుదల చేసే బాధ్యతలను తీసుకున్నట్లు సమాచారం.ఈ విషయాన్ని చిత్ర నిర్మాత నమ్రతా సింగ్ స్వయంగా వెల్లడించారు. భక్తి, దైవిక అంశాలతో రూపొందిన ఈ బయోపిక్ డ్రామాను తెలుగులోనూ అదే స్థాయిలో విజయవంతం చేసేందుకు త్రివిక్రమ్ చొరవ తీసుకోవడం విశేషం. తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ భక్తి చిత్రాలను విశేషంగా ఆదరిస్తుంటారు కాబట్టి, 'హనుమాన్ అంశ్' తెలుగు వెర్షన్‌పై అటు ఆధ్యాత్మిక వర్గాల్లో, ఇటు సినీ పరిశ్రమలో భారీ అంచనాలు నెలకొన్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక విడుదల తేదీ వెలువడనుంది.

డిసెంబర్‌లో వస్తున్న వృషకర్మ



నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకుడు. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మాతలు. మైథాలజీ, మిస్టరీ, థ్రిల్లర్ అంశాల కలబోతగా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ చిత్రంలో నాగచైతన్య ట్రెజర్ హంటర్‌గా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. ఆయన మేకోవర్ సరికొత్తగా ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉందని, అత్యుత్తమ ప్రమాణాలతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, సర్ఫ్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, దర్శకత్వం: కార్తీక్ దండు.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com